## కెసిఆర్ పాలనలో గిరిజన జీవితాల్లో వెలుగులు



16లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 4, జూలై 2023 | 16 పేజీలు


9వ విడత హరితహారం నిర్వహణకు

# సన్నాహాలు

- నర్సరీల్లో మొక్కలు సిద్ధం
- వర్షాల కోసం ఎదురుచూపులు
- జిల్లాలో 52 లక్షల మొక్కలు నాటే లక్ష్యం



ప్రభాతవార్త, సూర్యాపేట

అడవుల శాతం పెరిగినప్పుడే వర్షపాతం అధికంగా నమోదువుతుంది. ఆశించిన స్థాయిలో వర్షాలు కురుస్తాయి. గ్రామాలన్నీ పచ్చదనంతో ఉండాలంటే మొక్కలు నాటి సంరక్షించాలి. తెలంగాణ రాష్ట్రంలో అడవుల శాతం తక్కువగా ఉండడంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 2015లో హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఇప్పటి వరకు 8వ విడతల హరితహారాన్ని విజయవంతంగా రాష్ట్రంలో పూర్తి చేసుకుని 9వ విడత హరితహారం నిర్వహణకు సన్నాహాలు చేస్తున్నారు. గ్రామాల్లోని నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాల్లో నర్సరీల్లో మొక్కలు పెంచారు. వర్షాలు కురవకపోవడంతో

2లో..

## రూపుమారుతున్న రసాయనిక ఎరువుల బస్తా

- బస్తాలపై రాయితీ వివరాలు తప్పనిసరి
- అక్రమాల అడ్డుకట్టకు చర్యలు
- కేంద్రం ఆదేశాలతో అమల్లోకి..

ప్రభాతవార్త-నల్లగొండ

రసాయనిక ఎరువుల బస్తా రూపుమారింది. బస్తాపై ఉన్న వివరాలు మారాయి. దాంతో పాటే ఎరువు తయారీ చేయడానికి కంపెనీకి ఇచ్చిన రాయితీ ఎంత అనేది కూడా బస్తాపై ఇక నుంచి కనబడనుంది. ఎరువులు ఏవైనా సరే కంపెనీ ఏదైనా సరే బస్తా మాత్రం ఒకే రంగులో ఉండనుంది. ఏ రకానికి చెందిన రసాయనిక ఎరువు అన్న వివరాలు సైతం ఒకే రకమైన రంగుతో కనిపించనున్నాయి.

2లో...



## వైకుంఠదామం నిర్మాణంలో...
# అచ్చోట వృధా...! ఇచ్చోట వ్యథ...!!

మర్రిగూడ, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి పనులలో పంచాయితీరాజ్ అధికారులు విధి నిర్వహణలో సఫలం అవడానికి పూర్తిగా విఫలమయ్యారని చెప్పకనే చెప్పవచ్చని వైకుంఠదామం నిర్మాణంలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మర్రిగూడ మండలంలోని 20 గ్రామపంచాయితీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి స్మశానవాటికల నిర్మాణానికి రూ. 12.60 లక్షలు మంజూరయ్యాయి. వాటిలో సంబంధిత రెవిన్యూ అధికారులు ప్రభుత్వ స్థల సేకరణలో పూర్తిగా విఫలమయ్యారు. మరి కొన్ని చోట్ల పంచాయితీరాజ్ అధికారులు నిర్మాణం చేపట్టడంలో



2లో..

## పోలీస్ గ్రీవెన్స్ డే

- గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి కె.అపూర్వరావు
- బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలి
- సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలి



16లో...

# రూపుమారుతున్న రసాయనిక ఎరువుల బస్తా

మొదటి పేజీ తరువాయి

**కంపెనీలతో సంబంధం లేకుండా బస్తాలన్నీ ఒకే రంగులో...**

కేంద్రం ద్వారా రాయితీలు పొంది ఎరువులను డీలర్లకు సరఫరా చేసే ఏ కంపెనీ అయినా సరే ఈ విధానం అమలు చేయాల్సిందేనని కేంద్రం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. దీంతో వానాకాలం సీజన్‌కు సంబంధించి కంపెనీలు ఎరువుల డీలర్లకు మునుపటిలా కాకుండా ఎరువుల బస్తాను విభిన్నమైన రంగులో ముద్రించి సరఫరా మొదలుపెట్టాయి. బస్తాపై రాయితీ వివరాలు పెద్ద అక్షరాలతో కనిపిస్తున్నాయి. కంపెనీల పేరు, సింబల్ సైజు బాగా తగ్గింది. పైగా ఆవివరాలు బస్తా ఎగువన కాకుండా దిగువన ముద్రించి ఉన్నాయి. బస్తా మధ్యలో ప్రధానమంత్రి భారతీయ జన్ ఉర్వార్ పరియోజన అని ముద్రించి ఉంది. కంపెనీల బస్తాలన్నీ దాదాపుగా ఒకేలా ఉండనున్నాయి. కంపెనీలతో సంబంధం లేకుండా యూరియా బస్తాలన్నీ ఒక రంగులో, డీఏపీ బస్తాలు మరో ప్రత్యేక రంగులో మార్కెట్‌లోకి వచ్చాయి.

**గతేడాదే నిర్ణయం తీసుకున్నా ఈ ఏడాది అమల్లోకి..**

వివిధ కంపెనీలు ఎరువుల రాయితీ పొంది నిర్దేశిత కాకుండా అధిక ధరలకు విక్రయిస్తూ వస్తున్నాయి. దీన్ని గుర్తించి కే ంద్రం కంపెనీలు పాల్పడుతున్న అక్రమాలను అరికట్టేందుకు ఎరువుల బస్తాలను ఇలా కొత్తడిజైన్‌లోకి తీసుకొచ్చింది. గతంలో కంపెనీలు తమ పేరుతో ఎరువుల బస్తాలపై ముద్రణను ప్రచారంగా వాడుకొనేవి. రాయితీ వివరాలు ఎక్కడా కనిపించేవి కావు. వివిధ ఎరువులను అధిక ధరలకు మార్కెట్‌లో రైతులకు విక్రయిస్తూ వచ్చాయి. దానికి ఈవిధానం వల్ల పూర్తిగా కళ్లెం పడనుందని వ్యవసాయ శాఖ అధికారులంటున్నారు. కంపెనీల అక్రమాల కారణంగా ఎరువుల సబ్సిడీ అందక రైతులు తీవ్రంగా ఎళ్లగా నష్టపోతున్నారు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం గతేడాదే నిర్ణయం తీసుకున్నా ఈ ఏడాది అమల్లోకి తెచ్చింది.

**విక్రయాల్లో అక్రమాలకు అడ్డుకట్ట..**

అన్ని ఎరువుల బస్తాలు ఒకే రంగులో ఉండటం, వివరాలన్నీ బస్తాపై ముద్రించి ఉండటం ముఖ్యంగా రాయితీ వివరాలు ఉండటం వల్ల విక్రయాల్లో అక్రమాలకు అడ్డుకట్టపడనుంది. దాంతోపాటే కంపెనీలు సైతం కచ్చితంగా ధరల నియంత్రణ పాటించక తప్పని పరిస్థితి ఉంటుంది. ఈ వానాకాలం నుంచే బస్తాలన్నీ ఒకే రంగులో అందుబాటులోకి వచ్చాయి. కొన్ని కంపెనీల వద్ద స్టాక్‌లు నిల్వ ఉండటం వల్ల వాటి విక్రయాలు పూర్తి కాగానే కొత్తగా తయారయ్యే ప్రతి ఎరువు బస్తా ఇక ముందు కొత్తగా అమల్లోకి వచ్చిన నిబంధనల ప్రకారమే మార్కెట్‌లో కనిపించనుందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

## ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలి: ఏఐఎస్ఎఫ్




**వలిగొండ ప్రభాతవార్త :** మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాలు, బెల్టు అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఉప్పుల శాంతికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని ఎంఈఓ ఆఫీస్ ముందు నిరసన, రాష్ట్ర వ్యాప్తంగా పిలువులో భాగంగా మండల జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రైవేటు పాఠశాలల్లో టై, బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్ రకరకాల పేర్లతో పేద మధ్యతరగతి విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్న యాజమాన్యాలనపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంఈఓకి వినతి పత్రం అందించడానికి వెళ్లగా అందించడానికి అందుబాటులో లేకపోవడంతో ఆయన కాళీ కుర్చీకి వినపతిత్రం అందజేసి, ఎంఈఓ కార్యాయలంం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. అనంతరం ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ.. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. 2017 తిరుపతిరావు కమిషన్ ప్రకారం అధిక ఫీజుల నియంత్రణ ఉన్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోపోవడం శోచనీయమని, మండలంలో దాదాపు 52 పాఠశాలలు పైగా ఉన్నాయని, కొన్ని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కూడా పెట్టడం లేదని, అయిన కూడా ఎంఈఓ పర్యవేక్షణ లేకపోవడంతో స్కూల్‌లో ఉన్న ఉపాధ్యాయులు నిర్లక్ష్యం చేస్తున్నారని, వీటి అన్నింటికి కారణం మండలంలోని పూర్తి విద్యాధికారి లేకపోవడం, ప్రభుత్వ పాఠశాలలో చాలా సమస్యలు పేరుకుపోయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పూర్తి స్థాయి ఎంఈఓని తక్షణమే నియమించి అన్ని పాఠశాలల్లో పర్యవేక్షణ జరపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు పాసాని మహేష్, మన్నే గణేష్, ఎస్‌కే.జావిద్, ఉద్దగిరి భానుప్రసాద్, మాలుగుల లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అచ్చోట వృధా...!ఇచ్చోట వ్యథ...!!

మొదటి పేజీ తరువాయి

పూర్తిగా విఫలమయ్యారు. పర్యవేక్షణ లోపంతో మరి కొన్ని చోట్ల ఎందుకు పనికి రాని విధంగా స్మశానవాటికల నిర్మాణాలు మిగిలిపోయాయి. ఐదేళ్ల గడుస్తున్నా ఇప్పటికే ఐదు సార్లు పనులు ప్రారంభించి అర్థాంతరంగా నిలిచిపోయిన సంఘటనలు మరి కొన్ని గ్రామాల్లో ఉన్నాయి. సర్వే నెంబర్ 182లో శివన్నగూడలో వాగులో నిర్మించిన వైకుంఠదామాన్ని గ్రామస్తులు ఇప్పటికీ వినియోగించకపోవడం మరింత విడ్డూరంగా మారింది. మండల కేంద్రమైన మర్రిగూడలో ప్రభుత్వ వైకుంఠ దామం ఇప్పటికీ కనుచూపు మేరలో నిర్మాణం లేకపోవడం అధికారుల పనితీరుకు శేష సంకల్పంగా మిగిలిపోయింది. సర్వే నెంబర్ 288లో రాజపేట తండాలో ఇప్పటికీ ఐదుసార్లు స్థల సేకరణ, నిర్మాణంలో పంచాయితీరాజ్, రెవిన్యూ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని హైకోర్టు జారీ చేసిన ఆదేశాలే గిరిజనుల అభివృద్ధికి ఆమడదూరంగా మారిపోయింది. మరో విడ్డూరం మునుగోడు ఉప ఎన్నికల్లో మంత్రి హరీష్‌రావు అదే గ్రామంలో వారం రోజుల పాటు ఉండి ప్రచారం పాఠకులకు తెలిసిన విషయమే. నామాపురం గ్రామంలో కూడా ఇదే తంతు నెలకొంది. ప్రభుత్వ నిధులు సద్వినియోగం చేయడంలో కొన్ని చోట్ల వృధా అయి మరి కొన్ని చోట్ల అసంపూర్ణ నిర్మాణంతో గ్రామాలలో ఉండడం సంబంధిత అధికారుల విధుల నిర్వహణకు కొరవడిందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.



## 9వ విడత హరితహారం నిర్వహణకు సన్నాహాలు

మొదటి పేజీ తరువాయి




9వ విడత హరితహారం ప్రారంభించలేదు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లాలో రెండు లక్షల మొక్కలు నాటారు. వర్షాలు కురిసిన తరువాత అన్ని గ్రామాల్లో హరితహారం మొక్కలు నాటేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో 23 శాతం ఉన్న అడవులను 34 శాతానికి పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం హరితహారం ప్రవేశపెట్టింది. కొన్ని గ్రామాల్లోని నర్సరీల్లో 20 వేల మొక్కలు, మరి కొన్ని గ్రామాల్లోని నర్సరీల్లో 40 వేల మొక్కలు పెంచి సిద్ధంగా ఉంచారు. మామిడి, గానుగ, చింత, టేకు, జామ, బొప్పాయి. మునగ, నిమ్మ తదితర మొక్కలు నర్సరీల్లో పెంచారు. గ్రామాల్లోని ప్రభుత్వ స్థలాల్లో నర్సరీలను ఏర్పాటు చేసి గత ఐదు, ఆరు మాసాలుగా మొక్కల పెంపకం విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ మొక్కల పెంపకం విషయంలో జాగ్రత్తలు తీసుకున్నారు. జూన్ మాసంలో ఒకటి, రెండు వర్షాలు కురవగా కొన్ని మొక్కలు నాటారు. ఆ తరువాత ఎండ తీవ్రత పెరిగింది. దీంతో వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. జిల్లాలోని 16 శాఖల ఆధ్వర్యంలో 52.50 లక్షల మొక్కల పెంపకం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ఏడాది నూరు శాతం మొక్కలు నాటాలన్నదే అధికారుల లక్ష్యం. అటవీ శాఖ ఆధ్వర్యంలో కూడా కొన్ని మొక్కలు పెంచారు. జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట, తిరుమలగిరి, కోదాడ, హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీల్లో సైతం హరితహారం మొక్కలు నాటేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అటవీ శాఖ, డీఆర్‌డీఏ, వ్యవసాయ, విద్య, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, మార్కెటింగ్, ఉద్యానవన, ఆరోగ్య, ఎక్సైజ్, దేవదాయ, పరిశ్రమలు తదితర శాఖల ఆధ్వర్యంలో 9వ విడత హరితహారంలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆయా శాఖలకు ఎన్ని మొక్కలు నాటాలో లక్ష్యాన్ని నిర్ణయించారు. ప్రతి గ్రామంలో 10 వేలు తగ్గకుండా మొక్కలు నాటాలని అధికారులు సూచిస్తున్నారు. గత సంవత్సరం ఇచ్చిన విధంగానే ఈ సంవత్సరం కూడా ప్రతి ఇంటికి ఆరు మొక్కలు ఇవ్వనున్నారు. మొక్కల సంరక్షణలో భాగంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేసేందుకు గ్రామపంచాయితీ ట్రాక్టర్లతో నీరు పోసేందుకు కూడా అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ వర్షాలు కురుస్తే తప్ప 9వ విడత హరితహారం ముందుకు సాగే పరిస్థితి కనిపించడం లేదు.

## ఘనంగా సర్దార్ చెక్కలు శ్రీనివాసరావు వర్ధంతి



**భువనగిరి ప్రభాతవార్త :** మాజీ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సర్దార్ చకిలం శ్రీనివాసరావు వర్ధంతి సోమవారం ప్రిన్స్ చౌరస్తాలో ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఆయన పార్టీకి ఎస్సీ, ఎస్టీ, బీసీ వరాల ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చట్టం శ్రీనివాసరావు విగ్రహ ఆవిష్కరణ కమిటీ చైర్మన్ పోచంపల్లి రమణరావు ప్రధాన కార్యదర్శి పోతన ప్రమోద్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, బీజేపీ పట్టణ అధ్యకులు పాదరాజు, ఉమాశంకర్, బ్రాహ్మణ సేవా సమితి అధ్యకులు ఆకారం రమేష్, సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల రామ్మోహన్‌రావు, విశ్వేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దానం రామేశ్వరరావు, పుట్టుపల్లి సురేష్, సాల్వే ఉపేందర్, నాగరాజు, గాజుల కుమార్, దాసరి మధు, బాలేశ్వర్, శ్రీనివాసరావు అభిమానులు పాలొన్నారు.

## తాటి చెట్టు నుండి పడి గీతా కార్మికుడు కమ్మగోని స్వామి మృతి

**వలిగొండ ప్రభాతవార్త :** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కమ్మగోని స్వామి తాటి చెట్టు నుండి పడి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. రోజువారి వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి పడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. మృతి చెందిన గీతా కార్మికునికి ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, ఆర్థికంగా ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య గౌడ్ అన్నారు. కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి, గాజుల ఆంజనేయులు గౌడ్, కోశాధికారి పలుసం స్వామి గౌడ్, గ్రామ అధ్యక్షుడు కర్నాటి సైదులు గౌడ్, గంగాపురం నరసింహ, కాసుల సాయిలు, గంగాపురం కృష్ణయ్య, గంగాపురం వెంకటేష్ గౌడ్ నివాళులర్పించి, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



# నాణ్యమైన వస్త్రాల అమ్మకంతోనే వ్యాపార అభివృద్ధి

## వస్త్ర వ్యాపార రంగంలో కోదాడను అగ్రస్థానంలో నిలపాలి

*కోదాడ రూరల్, జూలై 3 ప్రభాతవార్త*

వస్త్ర వ్యాపార రంగంలో కోదాడ పట్టణాన్ని వ్యాపార వర్గాలు అగ్రస్థానంలో నిలపాలని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జివి షాపింగ్ మాల్‌ను ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార రంగం అభివృద్ధితోనే పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ట్రెండ్‌కు తగిన విధంగా నాణ్యమైన వస్త్రాల అమ్మకాలతో వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలన్నారు. నగరాలకు ధీటుగా కోదాడ పట్టణంలో వ్యాపార సంస్థలు నెలకొల్పడం అభినందనీయమన్నారు. వ్యాపార సంస్థల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. షాపింగ్ మాల్‌లో స్థానిక యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. వ్యాపార సంస్థల ఏర్పాటుకు ప్రభుత్వ పక్షాన తన వంతుగా పూర్తి



సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సందర్భంగా షాపింగ్ మాల్ యాజ మాన్యం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, జివి మాల్ మేనే జింగ్ డైరెక్టర్ గుర్రం ఉమామహేశ్వరరావు, డైరెక్టర్లు వాసు, మురళి, అంకిత్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు ప్రతిబింబం

*మునగాల, జూలై 3 ప్రభాతవార్త*

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు జాతరలు నిదర్శనమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆకుపాముల గ్రామంలో గంగమ్మ తల్లి జాతర మహోత్సవానికి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014కు ముందు రాష్ట్రంలో జరిగే జాతరలను పట్టించుకున్న నాధుడే లేరన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాంతాలు, వర్గాల వారీగా జరిగే జాతరలకు ప్రభుత్వ ప్రాధాన్యత లభించిందన్నారు. మతాలకు అతీతంగా ప్రభుత్వమే కార్యక్రమాలు నిర్వహించడమనేది తెలంగాణలో మినహా మరెక్కడా లేదన్నారు. దైవచింతనతోనే మానసిక ప్రశాంతత



లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గంగమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వల్లపురెడ్డి రాంరెడ్డి, ఎంపిటిసి చింతల శ్రీనివాస్, పోలంపల్లి వీరు, లిక్కి కృష్ణంరాజు, రాజుల లక్ష్మీనారాయణ, బొలిగొర్ల మట్టయ్య, కాసాని వెంకటనారాయణ, గ్రామ ప్రజలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

*కోదాడ టౌన్, జూలై 3 ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు ప్రారంభమై సుమారు నెల రోజులు కావస్తున్నప్పటికీ ప్రభుత్వం నేటి వరకు పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు అంద జేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి బొల్లినేని రాజేష్(బోస్) ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి విద్యారంగ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మన ఊరు - మన బడి కార్యక్రమానికి సముచిత నిధులు కేటాయించి ఖాళీగా ఉన్న టీచింగ్, ఎంఈవో, డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే పుస్తకాలు పంపిణీ చేసి నాణ్యమైన భోజనం, దుస్తులు అందించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ




చట్టాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టా నాగరాజు, బొడ్డు నవీన్, సాయి, చరణ్, అశ్వక్, ఆకాష్, జానీపాషా, మణికుమార్, మోష, వాసు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమ్మె నోటీస్

*నడిగూడెం, జూలై 3 ప్రభాతవార్త*



గ్రామపంచాయితీ కార్మికులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 6 నుండి సమ్మె చేపడుతున్నందున సోమవారం మండల పరిషత్ అధికారులు సయ్యద్ ఇమాం, లింగారెడ్డిలకు వినతిపత్రం అందజేశారు. వేతనాలు పెంచకుండా, సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా, సర్వీస్ క్రమబద్ధీకరించకుండా ప్రభుత్వం జాప్యం చేస్తుందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. ఈ నెల 6 నుండి జరపతలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. నాగరాజు, కమలాకర్, వెంకట్రామయ్య, మధుసూదన్, తిరపయ్య, వెంకటరెడ్డి, సక్కుభాయి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మహా ధర్నాకు తరలిన నాయకులు

*నడిగూడెం, జూలై 3 ప్రభాతవార్త*

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ముందు చేపట్టిన మహాధర్నాకు మండలం నుండి ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు తరలివెళ్లారు. ప్రభుత్వం సమస్యలన్నీ పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ప్రధాన రహదారిపై కొంత సేపు రాస్తారోకో చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, ఏనుగుల వీరాంజనేయులు, తిరపయ్య, సయ్యద్ హుస్సేన్, మల్లెల వెంకన్న, దేవయ్య, కేశగాని భద్రయ్య, మస్తాన్, గోపాల్, పిచ్చయ్య, రాంబాయి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

*నడిగూడెం, జూలై 3 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరం, తెల్లబెల్లి షిర్డి సాయి మందిరాల్లో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. అభిషేకాలు చేశారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గురువులను సన్మానించారు. ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. గురు పౌర్ణమి ప్రాధాన్యతను తెలియజేశారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి సేవా సమితి సభ్యులు మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య, మహేష్, సూర్య ప్రకాష్‌రావు, దయాకర్, వదనపు కృష్ణయ్య, శ్రీనివాసరావు, విజయ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు రుద్రాక్ష మాల బహూకరణ


*నడిగూడెం, జూలై 3 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరానికి దాతలు ముందుకు వచ్చి సోమవారం బంగారు రుద్రాక్ష మాలను బహుకరించారు. కాపుగల్లు గ్రామానికి చెందిన పంగులూరి రమేష్ - వాణి దంపతులు రుద్రాక్ష మాలను అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాజశేఖరశర్మ, కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మండవ వెంకటేశ్వరరావు, అనంతుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయానికి లక్ష రూపాయలు విరాళం

*నడిగూడెం, జూలై 3 ప్రభాతవార్త*



నడిగూడెం శ్రీ కోదండరామస్వామి దేవాలయానికి దాతలు ముందుకు వచ్చి సోమవారం విరాళం అందజేశారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు అట్లూరి సత్య నారాయణ రెడ్డి సీతారామచంద్రస్వామి కళ్యాణ మండప నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం తెలిపారు. అదే విధంగా మరో విశ్రాంత ఉపాధ్యాయుడు చల్లా విశ్వనాథం రూ. 5 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వందనపు సూర్యప్రకాష్‌రావు, వెంకటేశ్వర్లు గుప్తా, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

మునగాల, జూలై 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని గణపవరం శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా భక్తిశ్రద్దలతో నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున వేడుకల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. అభిషేకాలు చేశారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గురువులను సన్మా నించారు. ఆలయ అర్చకులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. భక్తులు ఉపవాస దీక్షలను ఆచరించారు. గురుపౌర్ణమి ప్రాధాన్యతను తెలియజేశారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువత రాజకీయాల్లో రాణించాలి

కోదాడ రూరల్, జూలై 3 ప్రభాతవార్త



కోదాడ నియోజకవర్గ అభివృద్దిలో భాగంగా అడ్లూరు గ్రామపంచాయితీ అభివృద్దిలో ముందుకు సాగాలని, యువత రాజకీయాల్లో రాణించాలని, నూతనంగా ఎన్నిక కాబడిన ఉపసర్పంచ్ తిరపయ్యకు తన వంతు సహకారం ఉంటుందని బిఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామపంచాయితీకి నూతనంగా ఎన్నిక కాబడిన ఉపసర్పంచ్ తిరపయ్యను అభినందించారు. అనంతరం మాట్లాడుతూ యువత రాజకీయాల్లో రాణించి ఈ ప్రాంత అభివృద్దిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ స్థితిగతులపై యువత పూర్తిగా అవగాహన పెంచుకోవాలని కోరారు. ఉపసర్పంచ్‌ను అభినందించిన వారిలో అనంతగిరి, చిలుకూరు జడ్పీటీసిలు కొణతం ఉమ శ్రీనివాస్‌రెడ్డి, బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్బంగా దోస్త్ రవీందర్‌కు ఘన సన్మానం

కోదాడ టౌన్, జూలై 3 ప్రభాతవార్త



పట్టణంలోని శాఖా గ్రంధాలయంలో సోమవారం గురుపౌర్ణమి వేడుకలు చైర్మన్ రహీం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన దోస్త్ రవీందర్ గత కొంత కాలంగా తెలుగు ఎన్ఆర్ఐ రేడియోలో కవితా లోకం కార్యక్రమంలో తన కవితలతో ప్రజల్లో చైతన్యం కల్పించడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను చైర్మన్ రహీం, పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న విద్యార్థులు శాలువా, మెమొంటో, పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంగిశెట్టి గోపాల్, శివాజి, మురళి, మౌనిక, కస్తూరి, సతీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 46 రద్దు చేయాలి

కోదాడ టౌన్, జూలై 3 ప్రభాతవార్త



జీవో నెంబర్ 46 రద్దు చేసి పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఫలితాలు ఆపి పాత పద్దతిలో నియామకం కొనసాగించాలని, రాష్ట్ర స్థాయిలో ఉన్న టిఎస్ఎస్పి పోలీస్ ఉద్యోగాలకు జిల్లా స్థాయి నియామకం తగదని బిఎస్పీ నియోజకవర్గ ఇంచార్జి పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం బస్టాండ్ సెంటర్ నుండి ఖమ్మం క్రాస్‌రోడ్డు మీదుగా రంగా థియేటర్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు, పెద్ద సంఖ్యలో నిరుద్యోగులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో శాంతి సమాజం

కోదాడ రూరల్, జూలై 3 ప్రభాతవార్త



సమాజ శాంతికి, ఆధ్యాత్మిక మార్గం అనుసరణీయమైనదని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆజాద్‌నగర్, కొమరబండ వై జంక్షన్ వద్ద గల షిరిడి సాయిబాబా మందిరాల్లో జరిగిన గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, సమాజ శ్రేయస్సుకై ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీ సత్య సాయి సేవాసమితి వారిని ఈ సందర్బంగా అభినందించారు. సాయిబాబా దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కవితరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్‌లు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా గంధం, పన్నీరులతో అభిషేకం

హుజూర్‌నగర్ జూలై 3 ప్రభాతవార్త



పట్టణంలోని షిర్డీసాయి మందిరంలో ఉదయం 5గంటల నుండి 6.30 వరకు పంచామృతాలతో ఆవుపాలు, తేనె, నెయ్యి, పెరుగు, పంచదార, పండ్లరసాలు, విభూతి, గంధం, పన్నీరుతో అభిషేకం చేశారు. తదుపరి అలంకరణ చేసి పూజవుంత్ర పుష్పం, ఉదయం 8.30గం. నుండి మద్యాహ్నం 12గం. వరకు శ్రీఅన్నమయ్య భజన బృందం వారిచే అద్బుతమైన భజన సాయి నామసంకీర్తన కార్యక్రమం, గురువులు, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్‌ను సాయి సమాజం తరుపున ఘనంగా సత్కరించారు. తదుపరి మధ్యాహ్నం హారతి, అన్నప్రసాదం వినియోగం జరిగింది. సాయంత్రం 7 గంటలకు బాబాకు మల్లెపూలతో పూజ, పల్లకీసేవను అర్చకులు సతీష్‌శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో అధ్యక్షులు త్రిపురమళ్ల అంజయ్య, సెక్రటరీ ఒరుగంటి నాగేశ్వరరావు, ట్రెజరర్ తొడుపునూరి శేఖర్, జాయింట్ సెక్రటరీ ఆకుల రాము, నోముల సీతారామయ్య, ఊరె వెంకయ్య, ఏలూరి రాం బాబు, గుండా శ్రీనివాస్, గుండా సుశీలమ్మ, ఒరుగంటి రాజ్యలక్ష్మి, ఆకుల రజిని, విజయలక్ష్మి, అన్నమయ్య భజన మండలి బాచిమంచి కొండయ్య, బద్రినాథ్, పద్మ, అనంతలక్ష్మి, సరస్వతి, శ్రావణి, సుబ్బమ్మ, అరుణ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌డేలో 10 ఫిర్యాధులు

ప్రభాతవార్త, సూర్యాపేట



ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. నేడు నిర్వహించిన కార్యక్రమానికి 10 ఫిర్యాధులు రాగా ప్రతి ఫిర్యాధుదారునితో ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాధుదారుల సమస్యలపై వేగంగా స్పందించాలని వారికి భరోసా కల్పించాలని ఎస్పీ సిబ్బందికి తెలిపారు.

## అడ్లూరు ఉప సర్పంచ్‌గా తిరపయ్య ఏకగ్రీవ ఎన్నిక

కోదాడ రూరల్, జూలై 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని అడ్లూరు గ్రామ ఉపసర్పంచ్‌గా కందుకూరి తిరపయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డిఎల్‌పివో శ్రీరాములు తెలియజేశారు. ఇటీవల అడ్లూరు గ్రామ సర్పంచ్ స్వరాజ్యం అనారోగ్యంతో మృతి చెందడంతో అప్పుడు ఉన్న ఉపసర్పంచ్ లచ్చిరెడ్డిని జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ఇంచార్జి సర్పంచ్‌గా కొనసాగించారు. గ్రామంలో ఉన్న 8 మంది వార్డు సభ్యులు కొంత మంది కలిసి ఇంచార్జి సర్పంచ్‌పై అవిశ్వాసం పెట్టడంతో అవిశ్వాసంలో ఐదుగురు వార్డు సభ్యులు పాల్గొని ఇంచార్జి సర్పంచ్‌ను తొలగించేందుకు సహకరించారు. సోమవారం అధికారుల ఉత్తర్వుల మేరకు ఉపసర్పంచ్ ఎన్నిక నిర్వహించారు. ఉపసర్పంచ్‌గా కందుకూరి తిరపయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనకు ఐదుగురు వార్డు సభ్యులు సహకరించారు. ఉపసర్పంచ్ తిరపయ్య మాట్లాడుతూ నాకు సహకరించిన వార్డు సభ్యులు, గ్రామస్తులకు ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు పోలీసులు తీసుకున్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం చింతలపాలెం మండల జనరల్ సెక్రటరీగా రామకృష్ణారావు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 3 ప్రభాతవార్త



జాతీయ బిసి సంక్షేమసంఘం చింతలపాలెం మండల జనరల్ సెక్రటరీగా గుడిమల్కాపురం గ్రామానికి చెందిన జి.రామకృష్ణారావును నియమిస్తూ హుజూర్‌నగర్ నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాసరావు హుజూర్‌నగర్ పట్టణంలోని బిసిభవన్‌లో నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధూళిపాళ శ్రీని వాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని మండలాల కమిటీల నిర్మాణం చేస్తూ తద్వారా గ్రామ కమిటీల నిర్మాణం పూర్తి చేసి నియోజకవర్గంలో బిసిలను బలోపేతం చేస్తామన్నారు. జనాభాలో 52శాతం ఉన్న బిసిలు జనాభా ప్రాతిపదికన తమకు రావాల్సిన వాటా కోసం పోరాటాలు చేయాలన్నారు. తదనంతరం నూతనంగా నియామకమైన రామకృష్ణారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడంతో సక్రమంగా నిర్వహించి బిసిల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల కమిటీల నిర్మాణం పూర్తి చేసి బిసి సమస్య లపై నిరంతరం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ పట్టణ మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, బండి నాగేశ్వరరావు, కర్నె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు ఉద్యమిస్తాం

## ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి

నల్లగొండ టౌన్, జూలై 3 ప్రభాతవార్త

ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం రూ. 10 లక్షలు ఇవ్వాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటి ఆశలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పేదల పరిస్థితి ఘోరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ ఇండ్లు కట్టిస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారని వారి కోరికను వమ్ము చేస్తూ వచ్చిందే తప్ప పేదలకు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఇండ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 64 కేంద్రాల్లో భూ పోరాటం కొనసాగుతుందన్నారు.



లక్షలాది మంది పేద ప్రజలు ఇండ్లు కావాలని కోరుతుంటే ప్రభుత్వం కేవలం వందల్లో మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మిస్తుందని విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపికలో అధికార పార్టీకి చెందిన వారికే మాత్రమే ఇండ్లు కేటాయిస్తున్నారు తప్ప అర్హులైన పేదలకు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ భూములు లక్షలాది ఎకరాల్లో ఉంటే అట్టి భూములు భూ బకాసురులు అక్రమంగా అప్పనంగా ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గృహలక్ష్మి పథకం విధి విధానాలను ప్రకటించిందని, ఈ విధానం ప్రజలకు వ్యతిరేకంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గృహలక్ష్మి పథకం విధి విధానాలను సవరించాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం కింద నిర్మిస్తున్న ఇండ్లకు ప్రభుత్వం రూ. 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పథకాన్ని అన్ని గ్రామాలకు ఒకే దఫాలో ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కెసిఆర్ పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని లేని పక్షంలో ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, సయ్యద్ హాశం, సిహెచ్. లక్ష్మీనారాయణ, బొజ్జ చిన్న వెంకులు, వెంకటేశ్వర్లు, దండంపల్లి సరోజ, పోలబోయిన వరలక్ష్మి, మహ్మద్ సలీం, గంజి మురళీధర్, మల్ల మహేష్, కొండ వెంకన్న, అవిశెట్టి శంకరయ్య, మురారి మోహన్, చెరుకు పెద్దులు, కుర్ర శంకర్‌నాయక్, డి. రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని కార్మికుడు ఆత్మహత్య

చిట్యాల రూరల్, జూలై 3 ప్రభాతవార్త



ఉరి వేసుకుని వలస కార్మికుడు మృతి చెందిన ఘటన చిట్యాల మండలం వెలిమినేడు గ్రామ శివారులోని దశమి ఫార్మా పరిశ్రమ వద్ద సోమవారం చోటు చేసుకుంది. జార్ఖండ్ రాష్ట్రం లోహర్దగా జిల్లా బెడల్ టాంగ్రా ప్రాంతానికి చెందిన సరోజ్ ఒర్సన్ అనే యువకుడు ఇటీవల వెలిమినేడు శివారులోని దశమి ఫార్మా పరిశ్రమలో కార్మికుడిగా చేరి అక్కడే ఉంటున్నాడు. కాగా ఆదివారం అర్ధరాత్రి సమయంలో పరిశ్రమ బయట ఉన్న ఓ చెట్టుకు ఉరివేసుకుని సరోజ్ ఒర్సన్(21) ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. సోమవారం ఉదయం పరిశ్రమలో పనిచేసే కూలీలు చూసి పరిశ్రమ యాజమాన్యానికి, పోలీసులకు సమాచారం అందించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు. తాను ప్రేమించిన యువతికి ఇటీవల వివాహం జరిగిందని, ప్రేమ విఫలం కావడంతోనే సరోజ్ ఒర్సన్ ఆత్మ హత్యకు పాల్పడి ఉండవచ్చని అతని స్నేహితులు పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశ్రమలో పనిచేసే కార్మికుడు పంకజ్ ఓరాన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

## చర్లపల్లి సాయిబాబా దేవాలయానికి రూ. 5 లక్షలు విరాళం

నల్లగొండ, జూలై 3 ప్రభాతవార్త



గురుపౌర్ణమి సందర్భంగా సోమవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పట్టణంలోని పలు సాయిబాబా ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చర్లపల్లిలో హైవే రోడ్డు పక్కన నిర్మించనున్న సాయిబాబా దేవాలయానికి రూ. 5 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించారు. రామగిరి, ముషంపల్లి రోడ్డు, విటి కాలనీ, సాయిబాబా దేవాలయాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంజియు సెనేట్ సభ్యులు బోయపల్లి కృష్ణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి, కటికం సత్తయ్యగౌడ్, అభిమన్యు శ్రీనివాస్, ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, యామా కవిత దయాకర్, వట్టిపల్లి శ్రీనివాస్, గోగుల శ్రీనివాస్, మారగోని గణేష్, సింగిల్‌విండో ఛైర్మన్ వంగాల సహదేవరెడ్డి, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, సంధినేని జనార్ధన్‌రావు, రావుల శ్రీనివాస రెడ్డి, నాగార్జున, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటి ఎన్నిక

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 3 ప్రభాతవార్త



ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఛలో హైద్రాబాద్ 25రోజుల కార్య క్రమంలో భాగంగా మండలంలోని లక్కవరం గ్రామంలో నూతన ఎంఆర్‌పిఎస్ గ్రామ కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్షులుగా రణపంగు అజయ్ మాదిగ, ఉపాధ్యక్షులుగా రణపంగు భిక్షం మాదిగ, ప్రధాన కార్య దర్శిగా గుండెపంగుబ్రహ్మ మాదిగ, కార్యదర్శిగా కస్తాల నజీన్ మాదిగ, అధికార ప్రతినిధిగా రణపంగు మట్టయ్య మాదిగలను ఎన్నుకున్నారు. తదనంతరం కార్యవర్గ సభ్యులను ఎను కున్నారు. ఈ కార్య క్రమంలో హుజూర్‌నగర్ నియోజకవర్గ సభ్యులు నందిగామ వినోద్ మాదిగ, మాదాసు గోపిమాదిగ, అరిగెల సైదులు మాదిగ, మహేష్ మాదిగ తదితరులుపాల్గొన్నారు.

## లయకారుని మాసకళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త



పౌర్ణమి తిథి సందర్భంగా ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మాస కళ్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామ లింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామి అమ్మవార్లను వధూ వరులుగా అలంకరించి స్వామి వారి మహామండపంలో వేంచేయింపజేసి కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ కళ్యాణోత్సవాన్ని జరిపించారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత

హుజూర్‌నగర్‌రూరల్ జూలై 3 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన నేలపట్ల లింగయ్యకు సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.లక్ష 50వేల చెక్కును గ్రామ ఎంపిటిసి చీకూరి రాజారావు, మండల బిఆర్‌ఎస్ యూత్ పార్టీ అధ్యక్షులు వీరమళ్ల సుందరయ్య, గ్రామశాఖ అధ్యక్షులు షేక్ హుస్సేన్‌మియా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్ చీకూరి సోమయ్య, దొంతగాని పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పెన్షన్ పంపిణీ కేంద్రం ఏర్పాటు చేయాలి

నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త

మండలంలో ఇటీవలి కొత్తగా ఏర్పడిన పోతినేనిపల్లి గ్రామపంచాయితీ నందు ఆసరా పెన్షన్ చెల్లింపుల కేంద్రం ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త అక్షర వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్ భీంపాక సైదులు డిమాండ్ చేశారు. పోతినేనిపల్లి గ్రామంలో ఉన్నటువంటి వృద్ధ, వికలాంగులు మరియు ఒంటరి మహిళలు తమకు చెందుతున్న ఆసరా పెన్షన్ తీసుకోవడానికి పక్క గ్రామమైన యడవెల్లి గ్రామానికి వెళ్ళాల్సి వస్తుందని, కొన్ని సమయాలలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే మళ్ళీ అనేక వ్యయ ప్రయాసలకోర్చి అక్కడికి వెళ్ళడం తప్పడంలేదని, అందుకే గ్రామంలోనే పెన్షన్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

## స్థానికుల ఉపాధికి గండి కొట్టొద్దు

నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త



గ్రామంలో ఏళ్ళనుండి నివసిస్తూ జీవనం సాగిస్తున్న వారి ఉపాధికి గండికొడుతూ చపకింద నీరులా విస్తరిస్తున్న మార్వాడీ వ్యాపారులను నిలవరింపచేయాలని, గ్రామంలో వాళ్ళని షాపులు పెట్టన్వికుండా చూడాలని సోమవారం నార్కట్‌పల్లి వర్తక సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్‌కు వినతి పత్రాన్ని అందజేసి విజ్ఞప్తి చేశారు.

## స్వామి వారి సన్నిధిలో సుదర్శన హోమం

నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త



మండలంలోని గోపలాయిపల్లిలో నెలవైఉన్న ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాలవేణుగోపాలస్వామి దేవాలయంలో పౌర్ణమి తిథి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేదోక్తంగా సుదర్శన హోమ కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతినెల పౌర్ణమిరోజున స్వామి వారి సన్నిధిలో సుదర్శన హోమం నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## జై భీమ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్‌ల పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:



మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో జై భీమ్ సేవ సంఘం తెలంగాణ అధ్యక్షుడు మందాల స్వామి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి మంచి చదువులు చదువుకుని అంబేద్కర్‌ల ఎదగాలని, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. వారి సంఘం నుండి చేస్తున్నటువంటి సేవ కార్యక్రమాలను తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీణ మాట్లాడుతూ.. ఇలాంటి కార్య క్రమం చేయడం చాలా గొప్ప విషయం అని, ఇంకా మరెన్నో చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిక్షపతి, కోశాధికారి దేవదానం, సాయి, గోపి ఆంజనేయులు, మల్లయ్య, సుమలత, మాధపురం కృష్ణ, బంటు శ్రీనివాస్, బాలయ్య, లక్మయ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## అధిక లోడుతో వెళ్తున్న ఇసుక లారీలను అరికట్టాలి

**-తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ నాయకులు**

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



మండల తహసిల్దార్‌కు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మోత్కూర్ రాయగిరి రోడ్డుపై నిత్యం వందలాది ఇసుక లారీలు అధిక లోడు వేసుకుని వెళ్లడంతో ప్రజల అవసరార్థం కోసం వేసిన రోడ్లు అధిక లోడు వల్ల రోడ్లు కరవడం గుంతలు ఏర్పడి అనేక మంది ప్రాణాలు కోల్పోవడం, ప్రజాధనం వృధా అవ్వడం జరుగుతోందని, కావున తక్షణ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి, అధిక లోడు రాకుండా చర్యలు తీసుకుంటారని తహ సిల్దార్‌కు వినతిపత్రం సమార్పించారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యేంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేసి అడ్డుకుంటామని బోనగిరి పార మెంట్ మాజీ కో కన్వీనర్ తుమ్మల మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు గజరాజు కాశీనాథ్, బీజ వైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దయ్యాల కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు నాగం సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురువు వెంకటరమణకి ఘనసన్మానం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర నాట్య కళా మండలి ఆధ్వర్యంలో నాట్య కళా మండలి కళాకారులకు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర నాటకాన్ని నేర్పిస్తున్న గురువు వెంకటరమణని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ సర్పంచులు గుండెగాని ఐలయ్య గౌడ్, కళాకారులు, కళామండలి సభ్యులు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా చిందం ప్రకాష్

గుండాల ప్రభాతవార్త:

అఖిలభారత చేనేత సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా చిందం ప్రకాష్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మచ్చ ప్రభాకర్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిందం ప్రకాష్ మాట్లాడుతూ.. చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. చిందం ప్రకాష్ నియామకం పట్ల మండల పరిధిలోని పద్మశాలి సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# ముందుకు కదలని రెగ్యులరైజ్ ఫైల్

**-నెరవేరని మంత్రి హామీ**

**-జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు తప్పని ఎదురుచూపులు**

గుండాల ప్రభాతవార్త:

కంటి మీద కునుకు పాటు లేకుండా కఠోర దీక్ష చేసి ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాల్లో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు నిత్యం సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. విధుల్లో చేరిన జెపిఎస్‌లకు ఉద్యోగ భద్రత లేక ఒకవైపు, వచ్చే ఆరకొర గౌరవ వేతనం సైతం నెలల తరబడి నిలిచిపోవడంతో అర్ధాకలితో అలమటిస్తున్న సంఘటనలు అనేకంగా ఉన్నాయి. ఉన్నత చదువులు చదివి ఉద్యోగంలో చేరిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రొవిషన్ కాలపరిమితి మూడేళ్ల వరకే ఉన్నప్పటికీ దాన్ని ఈ ఏడాది ఏప్రిల్ వరకు పొడిగించారు. దీంతో ప్రొబిషన్ కాల పరమితి నాలుగేళ్ల వరకు పొడిగించి నట్లయింది. ఉద్యోగాల రెగ్యులరైజ్ కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శు (జేపీఎస్)లకు ఎదురుచకూపులు తప్పడం లేదు. వారి మూడేండ్ల ప్రొబేషన్ కాల వ్యవధి గత ఏడాదేముగిసింది. అయితే సీఎం కేసీఆర్ వీరి ప్రొబెషన్ కాల వ్యవధిని మరో ఏడాది పెంచిన సంగతి తెలిసిందే. అది కూడా ఏప్రిల్ 11, 2023 తో పూర్తయింది. అయినా వారి రెగ్యులరైజేషన్‌పై ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు వెలువడక పోవడంతో జూనియర్ పంచాయతీ కార్య దర్వులు తీవ్ర ఆందోళనకు గురైయ్యారు. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ కమిషనర్‌కు సైతం సమ్మె నోటీసులు జేపీఎస్ సంఘం ఇచ్చి గత చివరి వారం వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 2018 ఆగస్టులో 9355 జేపీఎస్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. అదే ఏడాది అక్టోబర్‌లో పరీక్ష నిర్వ హించగా 2019 ఏప్రిల్ 12న జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా వీధుల్లో చేరారు. అప్పటి నుంచి వారు వీధుల్లో కొనసాగుతున్నారు. ఇందులో భాగంగా యాదద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాతీలు ఉండగా వాటి పరిధిలో 302 మంది జూనియర్ పంచాయతీ కార్య దర్శులుగా విధులు నిర్వహిస్తున్నారు. నిత్యం అనేక ఒత్తిళ్లకు గురవుతూ విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్వులు రెగ్యులరైజ్ ఉత్తర్వులు అందకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవతున్నారు. జీతాన్ని రూ.15వేల నుంచి 28,719 కు పెంచారు. కాగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్క రించేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందని, తక్షణమే మీరు విధుల్లో చేరాలని సాక్షాత్తు హామీ ఇవ్వడంతో పంచాయతీ కార్యదర్శులు వీధుల్లో చేరారు. క్యాబినెట్‌లో కొనసాగుతున్న కీలక మంత్రి ఇచ్చిన హామీ నెల రోజులు గడిచి పోతున్నా, ప్రస్తుతం నాలుగేండ్ల కాల వ్యవధి కూడా పూర్తవడంతో జేపీఎస్ రెగ్యులర్‌పై సర్కారులో కదలిక కనిపించక పోతుండడంతో మరో మారు జూనియర్ పంచాయతీ కార్య దర్శులు ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 నుంచి ఈనెల 22 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన దశాబ్ది ఉత్స వాలను జూనియర్ పంచాయతీ కార్య దర్శులు రాత్రి పగళ్లు శ్రమించి విజయవంతం చేశారు. జీతం రాక నెలలు గడిచిపోతున్న దొరికిన చోటల్లా అప్పుసప్పుజేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయడంతోపాటు ప్రభుత్వ ఉన్నత అధికారుల నుంచి శభాష్ అనిపించుకున్నారు. ఇంతటి సమస్యల లోగిలిల్ల నడుమ నలిగి పోతున్న పంచాయతీ కార్య దర్వులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు వారిని రెగ్యులరైజ్ చేసి ఏ మేరకు వారి కుటుంబాలకు బాసటగా నిలుస్తారో వేచిచూడాల్సిందే.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు







రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్దంగా, శాస్త్రోక్తంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దాతల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పంచామృత అభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, పూలమాలలతో అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 108 కళాశాలతో పంచామృతాలను భక్తులు స్వయంగా అభిషేకం చేశారు. అనంతరం పల్లకి సేవ జరిగింది. శ్రీ షిరిడి సాయిబాబా పాదాల వద్ద ప్రత్యేకంగా పూలతో అలంకరించిన దీపాలను భక్తులు స్వయంగా వెలిగించి భక్తిని చాటుకున్నారు. శ్రీరామ నామస్మరణతో ప్రధాన వీధుల గుండా ఆలయ ప్రదక్షణ చేస్తూ పల్లకి సేవ సాగింది. మహిళలు భక్తులు పలువురు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తీర్ధ ప్రసాద వితరణ, ఆశీర్వచనాలు, కంకణా ధారణ, మంగళహారతి మంత్రపుష్పం కార్యక్రమాలు నిర్వహించారు. సోమారం గ్రామానికి చెందిన శీలం అశోక్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా సుమారు 500 మంది భక్తులు పాల్గొన్నారు. నిర్వాహకులు అన్నదాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ నాగభూషణంల జ్ఞాపకార్థంగా వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ గుప్తా చిన్నారులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్, చదువుకునే వస్తువులను అందజేశారు. మొదటగా చిన్నారులకు ఆలయ అర్చక స్వామిచే ఆశీర్వచనం నిర్వమించారు. చదువులో రాణించాలని ఆలయ అర్చక స్వాములు ఆశీర్వదించారు. చదువు మెటీరియల్ పిల్లలకు అందజేసిన దాత పుల్లూరు ఉపేందర్ గుప్తాకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. రాత్రి ఆర్యవైశ్య మహిళలు శ్రీ షిరిడి సాయిబాబా నామ సంకీర్తన కార్యక్రమాన్ని సామూహికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఊట్కూరి అశోక్ గౌడ్, సట్టు తిరుమలేశ, మంచాల భద్రయ్య, పల్లె సంతోష్ గౌడ్, రేగు సిద్ధులు, ఎర్రగోకుల జస్వంత్, రాపోలు రామచంద్రారెడ్డి, బిర్రు సుదర్శన్, పొద్దుటూరి మహేష్, పెంట రమేష్, మంచాల వీరేశం, సోమసాని రాజ మల్లయ్య, బెదిదే వీరేశం, సంధిల భాస్కర్ గౌడ్, కటకం స్వామి, గుంటి మధుసూదన్‌రెడ్డి, నమిల మహేందర్ గౌడ్, ఆడేపు రమాదేవి, దీపక్, ప్రణయ్, ఆర్యవైశ్యులు, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ స్వామివారి నామస్మరణతో గ్రామమంతా మార్మోగింది. ఆధ్యాత్మిక సాధనకు సోపానం గురుపౌర్ణమి పర్వదినం అని, ఆషాడ పౌర్ణమి రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని, వ్యాస మహర్షి అవతరించిన రోజని ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఆలయాన్ని పూలమాలలు, పచ్చని తోరణాలతో అందంగా అలంకరించారు. పాల్గొన్న భక్తులందరికీ నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# గ్రూప్-4 డ్యూటీ చేసిన అంగన్వాడీ టీచర్లకు డబ్బులు ఇవ్వాలి

## .... పల్లా దేవేందర్‌రెడ్డి

దేవరకొండ,3జులై,ప్రభాతవార్త:

ఈ నెల 1న నిర్వహించిన గ్రూప్ ఫోర్ట్ పరీక్షల సందర్భంగా ఎగ్జామ్స్ సెంటర్లవద్ద డ్యూటీలు నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు డబ్బులు వెంటనే ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా గౌరవ అధ్యక్షులు,ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి అధికారులను కోరారు. సోమవారం ఐఏటియుసి ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయంలో డిటిఓ శ్రీదేవికి మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేవరకొండలో గ్రూప్ ఫోర్ట్ పరీక్షల సెంటర్లవద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు డ్యూటీలు నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు డబ్బులు ఇవ్వకుండా పంపించడం విచారకరమన్నారు. కొన్నిసెంటర్‌లలో చెల్లించగా,మరికొన్ని సెంటర్‌లలో నిర్వాహకులు నిర్లక్ష్యంగా మాట్లాడారని అన్నారు.డ్యూటీలు వేసిన ఐసిడిఎస్ డిపార్ట్‌మెంట్‌వారికి, పరీక్షల నిర్వాహకులకు సమన్వయం లేదని అన్నారు.తక్షణమే డ్యూటీలు నిర్వహించిన అంగన్వాడీ టీచర్లకు డబ్బులు చెల్లించాలని ఆయన కోరారు.లేనిఎడల ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆంధోళన చేస్తామని



హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, డివిజన్ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, వెంకటరాములు, ఏ.మల్లయ్య,అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు అరుణ, ప్రాజెక్టు నాయకులు స్వప్న, భాగ్య, శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7న మండల సర్వసభ్య సమావేశం

చిట్యాల రూరల్, జూలై 3 ప్రభాతవార్త

చిట్యాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 7వ తేదీన ఉదయం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బి. లాజర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు హాజరు కావాలని కోరారు.

# నూతన ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన బాస్కర్ సాగర్

చండూరు,3జులై,ప్రభాతవార్త:



చండూరు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వద్దేపల్లి బాస్కర్ సాగర్ ఆధ్వర్యంలో చండూరు మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఉప్పు సురేష్ కుమార్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కురుపాటి గణేష్, కల్లెట్ల మారయ్య సాగర్, ఆవుల అశోక్ యాదవ్, మల్హార్కర్ దేవ, చొప్పరి రాజు, తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలని వినతి

దేవరకొండ,3జులై,ప్రభాతవార్త:

దేవరకొండలోని ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలని సోమవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవికి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యా హక్కు చట్టానికి విరుద్దంగా వేలకువేలు ఫీజులు వసూలు చేస్తూ, విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫాం,టై,బెల్ట్ తదితర పేర్లతో డబ్బులు దండుకుంటూ వ్యాపార కేంద్రాలుగా మారిన విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చినవారిలో వట్టెపు శివకుమార్,దాసరి



రమేష్, జువ్వ కొండల్ ,ఆర్.లక్ష్మీపతి, అరవింద్ ,తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి

## ...కస్తూరి ఫౌండేషన్



చండూరు,3జులై,ప్రభాతవార్త:

మండల పరిధిలోని పుల్లెంల గ్రామంలో కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6వ తరగతినుండి 10వ తరగతివరకు చదివే నిరుపేద విద్యార్థులకు కస్తూరిఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో గ్రామ సర్పంచ్ బొబ్బల సంధ్యారాణి మురళిమనోహర్‌రెడ్డి చేతులమీదుగా నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకోసమే కస్తూరి ఫౌండేషన్ పనిచేస్తుందని తెలిపారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని రాబోయే వార్షిక పరీక్షలలో మంచి గ్రేడ్లు సంపాదించుకుని తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడమే ఫౌండేషన్ లక్ష్యం అన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి నవీన్‌రెడ్డి బొడిగె అశోక్‌గౌడ్, ఉయ్యాల సత్యనారాయణ ,ఇరిగి శివకుమార్, పేసర్ల హరీష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.

# గురువును మించిన దేవం లేరు...

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త


మానవాళి జీవితానికి తొలి గురువు తల్లిదండ్రులు కాగా దేవాన్ని కూడా చూపగలిగే గురువును మించిన దైవం లేదని, గురువు అనుగ్రహం ఉంటే దేవాన్ని కూడా ప్రసన్నం చేసుకోవచ్చుని బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నర్సింహాచార్యులు అన్నారు.సోమవారం గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా నార్కట్‌పల్లి ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో పూజలు తన గురువులైన ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ గుండెపూడి జానకిరామశర్మకు ఉరుపూజోత్స వం నిర్వహించారు.గురుపూజోత్స వంలో భాగంగా జానకిరామశర్మ పాదాలకు అభిషేకం చేసి ఆయనను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.కార్యక్రమంలో గ్రామస్థులు పసునూరి దయాకర్, బండారు



రమేశ్, సంధ్య, దోసపాటి మధు, గుండు రమేశ్ టైలర్, గర్రె వెంకన్న, కుమ్మరికుంట్ల శంకరయ్య,, దోసపాటి రఘు, పసునూరి వెంకన్న , భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గురుపౌర్ణమి పూజోత్సవం

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త



గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని దేవాలయాల్లో కూడా ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఇష్టదైవాలను గురువులుగా భావించి పూజార్చనలు చేశారు.మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురుపౌర్ణమి, ఆశాఢ మాసశాంబరీ ఉత్స వాలు, సోమవారం సందర్భంగా పరమశివునికి పంచామృతాభిషేకములు నిర్వహించిన అనంతరం ఆలయంలో నెలకొన్న శ్రీ సాయినాధుని సన్నిధిలో పంచామృతాభిషేకములు, సుగంధద్రవ్యాభిషేకములు,పుష్పాభిషేకములు, ప్రత్యేక పూఆర్చనలు ఆర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో భక్తులు నిర్వహించారు.అనంతరం భక్తుల సహకారంతో ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు, పాల్గొన్నారు.

# అర్చకులను మించిన గురువులేరు

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త

గ్రామానికి అర్చకులను మించిన గురువులేరని, గ్రామానికి మంచిని కోరే వారు అర్చకులని మాండ్ర గ్రామ ఆర్‌ఎంపి డాక్టరు యాదగిరి దేవిక దంపతులు అనా న్నరు. సోమవారం గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని శ్రీ ఆంజనే య స్వామి దేవస్థానంలోని అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరస ింహాచార్యులు కు గురు పూజోత్స వం నిర్వహించి శాలువా



లతో సన్మానించి బంగారు ఉంగరాన్ని బహుకరి ంచారు.కార్యక్రమంలో హనుమద్భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# పేదలకు ఇండ్లు మంజూరు చేయాలి - సిపిఎం

నార్కట్‌పల్లి, జులై 3 ప్రభాతవార్త



పేదలకు అర్హులకు వెంటనే ప్రభుత్వం ఇండ్లను, ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల సిపిఎం నాయకులు , మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, జిల్లా కమిటి సభ్యులు ఎస్ఆర్.వెంకటేశ్వర్లు, మండల మాజి కార్యదర్శి గాలి నర్సింహ్మ, కమిటి సభ్యులు కొప్పు శ్రవణ్ గౌడ్, సోమనబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.


# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో అంతా భాగస్వాములు కావాలి

### ఈ నెల 31 వరకు ఆపరేషన్ ముష్కాన్ స్పెషల్ డ్రైవ్
### ఎస్పీ రాజేంద్రప్రసాద్



**ప్రభాతవార్త, సూర్యాపేట :** ఈ నెలలో నిర్వహిస్తున్న 9వ విడత ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమానికి సంబంధించి అధికారులతో సోమవారం జిల్లా ఎస్పీ రాజేంద్రప్రసాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మానవ అక్రమ రవాణా నిరోధం, తప్పిపోయిన బాలల గుర్తింపు, నిరాధరణకు గురైన పిల్లల సంరక్షణ లక్ష్యంగా కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ ్వర్యంలో ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముష్కాన్ ద్వారా నిరాధరణకు గురైన, తప్పిపోయిన, వెట్టిచాకిరీకి గురవుతున్న బాలలను సంరక్షించడం జరుగుతుందన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముష్కాన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని, లక్ష్యం కోసం పనిచేస్తామని తెలిపారు. భావితరాలకు విద్యతో మంచి భవిష్యత్ ఉన్నదని, అలాంటి విద్యను అందించడానికి ప్రతి ఒక్కరూ భాధ్యతగా నడుచుకోవాలని బాల కార్మిక వ్యవస్థ లేకుండా చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు. బాలలను వేధింపులకు గురి చేసిన, వెట్టి చాకిరీ చేయిస్తున్న, ఇతర ఏ రకంగా నిరాధరణకు గురి చేసినా అలాంటి వారి సమాచారాన్ని పోలీస్ వారికి లేదా చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అందజేయాలని కోరారు. బాలల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారి, వెట్టిచాకిరీకి గురి చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. బాలలకు వ్యక్తిత్వ వికాసం కల్పించి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. జిల్లాలో ఆపరేషన్ ఆపరేషన్ స్మైల్ నిర్వాహణకు సూర్యాపేట, కోదాడ సబ్‌డివిజన్‌ల వారీగా పోలీస్ టీమ్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్మన్ రమణరావు, లేబర్ అధికారి రాజు, డిఎస్పీ రవి, డిఎంహెచ్‌వో హర్షవర్ధన్, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ నర్సింహ, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు రవికుమార్, డివిజన్ ఇంచార్జి ఎస్‌ఐలు ప్రవీణ్, సైదులు, ఇబ్రహీం, మధు, నాగరాజు, నాగుల్‌మీరా, పోలీస్ రెస్క్యూ టీమ్స్, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# భీమా చెక్కుల పంపిణీ



**నడిగూడెం, జూలై 3 ప్రభాతవార్త :** మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు అబ్దుల్ గని, ఖాజా ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు బీమా చెక్కులను సోమవారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పంపిణీ చేశారు. కార్యకర్తలే పార్టీకి పెట్టని కోటలని, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. అదే విధంగా కేశవాపురం గ్రామానికి చెందిన నాగేశ్వరరావుకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సిరెడ్డి, పాలడుగు ప్రసాద్, మధుబాబు, ఆంజనేయులు, గార్లపాటి శ్రీనివాసరెడ్డి, గడ్డం మల్లేష్, సర్పంచ్‌లు దేవబత్తిని వెంకటనర్సయ్య, నర్సింహరావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# దగా పడిన రైతుల కష్టార్జితం 'సహకారం' హాంఫట్..!



**మర్రిగూడ, జూలై 3 ప్రభాతవార్త**

మర్రిగూడ మండల కేంద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఆరుగాలం కష్టించిన రైతుల కష్టార్జితాన్ని సంబంధిత అధికారుల నిర్లక్ష్యం మూలంగా హాంఫట్ అయ్యాయని గత 20 రోజులకు పైగా మర్రిగూడ, ఎరుగండ్లపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిధిలోని రైతులు ఆందోళన చేపడుతున్న విషయం జిల్లా ఉన్నతాధికారులకు కూడా తెలిసిన విషయమే. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేపడుతున్న పథకాలను మునుగోడు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు నిర్వీర్య ం చేస్తున్నారనడంలో ఏ మాత్రం సందేహం లేదు. మ ర్రిగూడ మండలంలో శివన్నగూడ సహకార సంఘం, మర్రిగూడ సహకార సంఘాలు ఉన్నాయి. ఈ సంవత్సరం లో శివన్నగూడ సహకార సంఘం పరిధిలో రైతుల నుండి ఎలాంటి ఆందోళనలు, ఫిర్యాధులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయి. మర్రిగూడ సహకార సంఘం పరిధిలో గత ఏడాది స్వల్ప వివాదాలతో ధాన్యం కొనుగోలు ప్రక్రియ నిర్వహించబడింది. ఈ ఏడాదిలో మాత్రం మర్రిగూడ సహకార సంఘంలో భారీ ఎత్తున అధికారులు అవినీతికి పాల్పడ్డారని రైతులు ప్రతి రోజు ఏదో రకమైన ఆందోళన చేపడుతున్నారు. జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాధు చేయడంలో రికార్డులను స్వాధీనపర్చుకున్నప్పటికీ రైతుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ప్రతి రోజు రైతులు తమకు న్యాయం చేసే విధంగా సహకరించాలని కోరడం మరో ఎత్తు. తహసీలా ్దర్ రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారంటూ పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మర్రిగూడ సహకార సంఘంలో రెండు రశీదులు సృష్టించి భారీ ఎత్తున కుంభకోణం చేయడంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకోకపోవడం జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా గురి కావాల్సి వచ్చి ందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికీ 629 మంది రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని 111 లారీలలో ఎగుమతి చేశారు. ఒక్క లారీకి ఇంచుమించు 45 బస్తా ్తల వంతున తరుగు లెక్కన సుమారు 5 టన్నుల వంతున రూ. 40 లక్షల మేరకు స్వాహా చేశారంటూ రైతులు గత కొద్ది రోజులుగా వాపోతున్నారు. ఏది ఏమైనప్పటికీ మర్రిగూడ సహకార సంఘంలో భారీ ఎత్తున అవినీతిని అరికట్టి ఆరుగాలం కష్టించి రైతులకు న్యాయం చేయాలని ఆయా గ్రామాల రైతులు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

# ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే వరకు ఉద్యమిస్తాం



### గృహలక్ష్మి పథకం విధి విధానాలు మార్చాలి
### మహాధర్నాలో నాయకుల డిమాండ్

**ప్రభాతవార్త, సూర్యాపేట:** కెసిఆర్ తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ కాలేదని భాదల తెలంగాణగా మారి ందని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఆరోపించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటి ఆశలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో పేదల పరిస్థితి ఘోరంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం పేదలందరికీ ఇండ్లు కట్టిస్తుందని ఆశతో ఎదురు చూస్తున్నారని వారి కోరికను వమ్ము చేస్తూ వచ్చిందే తప్ప పేదలకు తొమ్మిది సంవత్సరాల కాలంలో ఇండ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 64 కేంద్రాల్లో భూ పోరాటం కొనసాగుతుందన్నారు. లక్షలాది మంది పేద ప్రజలు ఇండ్లు కావాలని కోరుతుంటే ప్రభుత్వం కేవలం వందల్లో మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మిస్తుందని విమర్శించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ఎంపికలో అధికార పార్టీకి చెందిన వారికే మాత్రమే ఇండ్లు కేటాయిస్తున్నారు తప్ప అర్హులైన పేదలకు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ భూములు లక్షలాది ఎకరాల్లో ఉంటే అట్టి భూములు భూ బకాసురులు అక్రమంగా అప్పనంగా ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లు గడిస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గృహలక్ష్మి పథకం విధి విధానాలను ప్రకటించిందని, ఈ విధానం ప్రజలకు వ్యతిరేకంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గృహలక్ష్మి పథకం విధి విధానాలను సవరించాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకం కింద నిర్మిస్తున్న ్న ఇండ ్లకు ప్రభుత్వం రూ. 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని, అదే విధంగా కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పథకాన్ని అన్ని గ్రామాలకు ఒకే దఫాలో ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం కలెక్టర్ వెంకట్రావ్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను కలెక్టరేట్ ఏవో శ్రీదేవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్, ప్రజా సంఘాల పోరాట వేదిక జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జునరెడ్డి, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, బుర్రి శ్రీరాములు, కోట గోపి, జిల్లేపల్లి నర్సింహరావు, ధనియాకుల శ్రీకాంత్‌వర్మ, మేకనబోయిన సైదమ్మ, వీరబోయిన రవి, వేల్పుల వెంకన్న, ముల్కలపల్లి రాములు, ఎం. నాగేశ్వర రావు, రాంబాబు, కాసాని కిషోర్, బోయిల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు భవనాల నిర్మాణాన్ని త్వరలో చేపడతాం

### -మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు భవనాల నిర్మాణ పనులను, ప్రత్యామ్నాయ ఏర్పాట్లను త్వరలో చేపడతామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్‌రెడ్డి న్యాయవాదులకు హామీ ఇచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన మంత్రి జగదీశ్వర్ రెడ్డిని భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ కోర్టుకు ఆహ్వానించింది. ఈ మేరకు మంత్రి ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, జడ్పీచైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిలతో కలిసి జిల్లా కోర్టు భవనాలను సందిర్శంచారు. అనంతరం బార్ అసోసియేషన్ హాల్లో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. న్యాయమూర్తులతో ఈ విషయాలపై చర్చించి తగు నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షులు నాగారం అంజయ్య, న్యాయవాదులు కోర్టు భవనాల్లో ఉన్న పలు సమస్యలను మంత్రి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న కోర్టు భవనాల్లో వసతులు లేక న్యాయమూర్తులు, న్యాయవాదులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వర్షాకాలంలో వాన నీరు మొత్తము కోర్టు భవనాలలోకి రావడం వలన న్యాయవాదులు, కక్షిదారులు గురవుతున్నారు. కోర్టు సిబ్బందికి, ఫర్నిచర్ లేదని వర్షానికి స్లాబులు కురవటం ఇబ్బందికరంగా ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అదనపు కోర్టుల భావన నిర్మాణాన్ని కూడా ప్రస్తుతం త్వరగా చేపట్టాలని బార్ అసోసియేషన్ కోరింది. ఈ నేపథ్యంలో మంత్రి పై విధంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.



# అత్యంత మానవీయ కోణంలో పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్

-గిరిజనులకు పోడు భూములను పంచి రైతు బంధును కూడా అందిస్తున్నాం

-పోడు భూములకు 205 ధరఖాస్తులు ఎంపిక 128 మందికి పట్టాల పంపిణీ

-విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి



భువనగిరి, ప్రభాతవార్త : భారతదేశంలో అత్యంత మానవీయ కోణంలో ముఖ్యమంత్రి కేసిఆర్ పరిపాలన సాగిస్తున్నారని, ప్రజలు కోరిక మేరకు ప్రపంచంలోనే పరిపాలన రంగంలో ఎవ్వరూ చేయలేని విధంగా కేవలం 9 ఏళ్లలో 60 ఏళ్ళ బాధలు తీర్చేలా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అద్భుతంగా నిర్వహిస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన పోడు భూముల పట్టా పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి గిరిజనులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భారతదేశంలో అత్యంత మానవీయ కోణంలో ముఖ్యమంత్రి కేసిఆర్ పరిపాలన సాగిస్తున్నారని, ప్రజల కోరిక మేరకు ప్రపంచంలోనే పరిపాలన రంగంలో ఎవరూ చేయని విధంగా కేవలం 9 ఏళ్లలో 60 ఏళ్ళ బాధలు తీర్చేలా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అద్భుతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్యం పొందిన మిగతా దేశాలతో పోల్చితే మన దేశంలో ఆశించిన ప్రగతి జరగలేదని, కనీస అవసరాలు సురక్షిత త్రాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం, రవాణా సౌకర్యం, విద్య, వైద్య అవకాశాలు తదితర ప్రాథమిక అవసరాలను తీర్చడం ప్రభుత్వాల బాధ్యత అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికి ఏ పరిస్థితులు ఉన్నాయి. ప్రజలు ఏమి అడుగుతున్నారు, ప్రజల కోరికలు తీర్చాలని ముఖ్యమంత్రి ఎందుకు ముందుకు వచ్చారనేది ఆలోచించాలని అన్నారు. భారతదేశంలో అత్యంత మానవీయ కోణంలో ముఖ్యమంత్రి కేసిఆర్ పరిపాలన సాగిస్తున్నారని, గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేస్తూ వారి న్యాయమైన కోరికలను తీర్చారని అన్నారు. గిరిజన సమస్యలను తీర్చాలని, గ్రామ కమిటీల తీర్మాణాల ద్వారా వ్యవసాయం చేసుకునే గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్ణయించి పోడు భూములకు పట్టాలు కార్యక్రమం చేపట్టారని, ముఖ్యమంత్రి వీరికి కూడా రైతు బంధు ఇస్తున్నట్లు తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతుకు చేయూతనివ్వాలని రైతు బంధు ఇస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. పోడు భూములకు సంబంధించిన కేసులను ఎత్తి వేయాలని ముఖ్యమంత్రి డీజీపీని ఆదేశించారని తెలిపారు. అడవులను పెంపొందించి, పచ్చదనం పెంచాలని, రేపటి తరానికి పరిశుభ్రమైన వాతావరణం కల్పించే దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో తుర్కపల్లి, నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు సంబంధించి 205 మంది గిరిజన రైతులకు 213 ఎకరాల భూములకు సంబందించిన ఎంపిక ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, సోమవారం 128 మందికి పట్టా పుస్తకాలు పంపిణీ చేస్తున్నామని, మిగతా 77మందికి కూడా త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మునుగోడు శాసనసభ్యుడు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ .. గతంలో ఎవ్వరూ చేయని విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్నారని, ప్రతి రంగంలో ప్రజలకు ఏం కావాలలో ఆలోచిస్తూ ప్రజలు అడగక ముందే గొప్ప కార్యక్రమములను అమలు చేస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలను నిర్వహిస్తున్నారని అన్నారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం అవతరించాక గిరిజనాభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, జిల్లాలో 38 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం జరిగిందని, వీటికి కొత్తగా గ్రామపంచాయతీ భవనాలను మంజూరు చేయడం జరిగిందని, గిరిజన సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం 6 నుండి 10 శాతం రిజర్వేషన్లు పెంచి విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలు కల్పించిందని, రెసిడెన్షియల్, ఆశ్రమ పాఠశాలల ఏర్పాటు ద్వారా గిరిజనులలో వ్యక్తిత్వ వికాసం పెరిగే దిశగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఆర్‌వోఎఫ్ఆర్ కింద 2130 ధరఖాస్తులు వచ్చాయని, వీటిలో క్షేత్రస్థాయి పరిశీలన తరువాత 205 ధరఖాస్తులు ఎంపిక అయ్యాయని, ఈ రోజు 128 మందికి పట్టాలు పంపిణీ చేయడం జరుగుతున్నదని, మిగతా 77 మందికి త్వరలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్‌చంద్ర, జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డి.శ్రీనివాసరెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బీకూ నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సీహెచ్ క్రిష్ణారెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగిరెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి పద్మజారాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, గిరిజనులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలి



-ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి యత్నం, అరెస్ట్ చేసిన పోలీసులు

భువనగిరి ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులతో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడికి ర్యాలీగా బయలుదేరి వెళ్లగా మధ్యలో పోలీసులు విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి చదరగొట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ లేక పోవడం విచారకరమన్నారు. ఎటుచూసిన 50 కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉండడం వల్ల అంత దూరం పోవాలంటే సరైన వసతులు లేక విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో అన్ని జిల్లా కేంద్రాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలు ఉన్నాయి. ఒక్క యాదాద్రి జిల్లాలో లేకపోవడం సిగుచేటు. ఈ ప్రభుత్వానికి హామీలు ఇవ్వడమే గాని అమలు చేయడానికి చేతకాదు. ఈ జిల్లా అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచర నాయకులకు భూ కబ్జాలు, సెటిల్మెంట్లు, అవినీతి మీదనే ఫోకస్ విద్యార్థుల సమస్యలు పట్టించుకునే వారు లేరు. కానీ అధికార పార్టీ నాయకులకు ఓట్లు కావాలి అని ఎద్దేవా చేశారు. జిల్లాలో ఇంజనీరింగ్ బిఈడీ, డిగ్రీ, ఇంటర్ పైబడిన చదువులు ఏవి ప్రభుత్వ కాలేజీలు లేకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ సంవత్సరం నుండి డిగ్రీ కాలేజ్‌ను ప్రారంభించాలని, లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంఓలు బట్టు రామచంద్రయ్య, బీసీ విద్యార్థి యువజన స్టేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మేటి మహేష్, బిల్లా సంతోష్‌కుమార్, బాలాజీ నాయక్, దత్తు నాయక్, సాయి యాదవ్, అరుణ్, మల్లికార్జున్, భరత్‌కుమార్, వైష్ణవి, శిరీష గౌడ్, కే.స్వప్న, మానస, రమాదేవి, కే.ఝాన్సీ, జె.సురేఖ, మహ్మద్ సిమ్రా, ఎస్‌కే.సన, ఈ.నర్మదా, డి.రోజా, యూ.రూప, డి.ధనలక్ష్మి, భార్గవి తదితరులు పాలొన్నారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం



మఠంపల్లి జూలై 3 ప్రభాతవార్త : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలకు ఎంపి నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు



హుజూర్‌నగర్ జూలై 3 ప్రభాతవార్త : హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అకస్మికంగా పర్యటన చేసిన నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి డిగ్రీ కళాశాల యాజమాన్యం స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో డిగ్రీ కళాశాలను మంజూరు చేయించానన్నారు. కళాశాలలో మౌలిక సదుపాయాల గురించి ప్రిన్సిపాల్‌ను అడిగారు. ఔట్ సోరి ్సంగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిగ్రీ కళాశాలలో ల్యాబ్, కంప్యూటర్ల కోసం ఎంపి నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు చేయించానన్నారు. విద్యార్థులకు కళాశాలలో విద్యారంగంలో ఉన్న ఏ అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకు రావాలని ప్రిన్సిపాల్‌కు తెలిపారు.

# గడపగడపకు బీజేపీ కార్యక్రమం



తుర్కపల్లి ప్రభాతవార్త: మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గడపగడపకు బిజెపి కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి ప్రతి ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబం ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, వెంకటాపురం గ్రామశాఖ అధ్యక్షులు కర్రె రాజ్‌కుమార్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, మండల ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, విస్తారక్ భరద్వాజ్, జ్ఞానబోయిన సత్యనారాయణ, గుంటి మహేష్, బిక్షపతి, వినోద్, పాండు, చాంద్ పాషా, మల్లేశం, వేణు తదితరులు పాల్గొన్నారు.

# సాయి నామస్మరణతో మార్మోగిన ఆలయం

## భక్తులలో ఉప్పొంగిన భక్తిభావం

## - సాయిబాబా ఆలయంలో మహా అన్నదానం

*నేరేడుచర్లటౌన్ జూలై 3 ప్రభాతవార్త*

గురుపౌర్ణమి సందర్భంగా సాయి నామస్మరణతో సాయిమందిరాలు మార్మోగాయి. ఆయా ఆలయాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో బాబావారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ చేపట్టారు. నేరేడుచర్లలోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరాలయంలోని సాయిమందిరంలో ఆలయపూజారులు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ, ఓంకార్‌ల ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత హారతి, మధ్యాహ్న హారతి కార్యక్రమం వేదమంత్రాల నడుమ సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి బాబాని దర్శించుకున్నారు. ఓంసాయి... శ్రీసాయి.. జయ జయసాయి నామస్మరణలతో భక్తులలో భక్తిభావం ఉప్పొంగింది. భక్తులతో మందిరం కిటకిటలాడి పోయింది. అనంతరం పట్టణంలోని శ్రీ శివ సాయి లారీ సప్లయి ఆఫీస్ యజమానులు గుండా సత్యనారాయణ పద్మావతి దంపతులు, రాచకొండ శ్రీనివాసరావు పావని దంపతులు గురుపౌర్ణమి సందర్భంగా బాబాకి వస్త్రాలు, పూలమాలలు విరాళంగా అందజేశారు. సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పావని దంపతులు కుమారుడు వినయ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి చైర్మన్ రాచకొండ రామ కోటేశ్వరరావు పర్యవేక్షించారు. వాసవి, వనితాక్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, గజ్జల కోటేశ్వరరావు, పొలిశెట్టి సంధ్య, కోశాధికారులు ఈగా భాగ్యలక్ష్మి, పొలిశెట్టి అశోక్, మాజీ అధ్యక్షుడు కందిబండ శ్రీనివాసరావులు భక్తులకు అన్నదానం అందించడంలో సహాయ సహకారాలు అందజేశారు.





# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

*నేరేడుచర్లటౌన్ జూలై 3 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే సందర్భంగా సోమవారం నేరేడుచర్ల, పెంచికల్‌దిన్న వైద్యాధికారును ఘనంగా సన్మానించారు. నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యా ధికారులు పున్న నాగిని, శృతి, పెంచికల్‌దిన్న వైద్యాధికారి వై.సీతామహాలక్ష్మిలను పూలమాలలతో, శాలువాలతో సన్మానించి సమాజంలో వైద్యులు చేస్తున్న సేవలు మరువలేనివని, కరోనా సమయంలో వైద్యులు ప్రాణాలను లెక్కచేయకుండా అందించిన సేవలు అద్భుతంఅని కొనియాడారు. ఈ కార్య క్రమంలో లయన్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిలకర రామస్వామి, కోశాధికారి లింగనబోయిన రామకృష్ణ, ఉపాధ్యక్షులు క్రి సూర్యనారాయణరెడ్డి, సభ్యులు బాలెన సైదులు, ప్రాథమిక ఆరోగ్యకే ంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన ట్రాక్టర్ మెకానిక్ కుటుంబానికి న్యాయం చేయాలని బంద్, ధర్నా

## ట్రాన్స్‌కో శాఖ నుండి రూ.5లక్షల పరిహారం

*నేరేడుచర్లటౌన్ జూలై 3 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మున్సిపాలిటీపరిధిలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ విద్యుత్ స్థంభం వద్ద రోడ్డు దాటుతుండగా విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన ట్రాక్టర్ మెకానిక్ ఒంగోలు శేఖర్ ఆదివారం రాత్రి మృతి చెందగా ఆయన కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్ చేసి మున్సిపాల్టీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ, బిఎస్‌పి, జనసేన, నిరుపేదల సంఘం, ట్రాక్టర్ మెకానిక్‌లు తదితరులు జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంబాల లైటింగ్ వలన ట్రాక్టర్ మెకానిక్ శేఖర్ మృతి చెంది కుటుంబానికి తీరని అన్యాయం జరిగిందనిజాతీయ రహదారి అధికారులు, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ప్రాణాలు కోల్పోయినందున తగు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ నేరేడుచర్లలోని దుకాణాలు బంద్ చేసి ప్రదర్శనగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు సుమారు 4 గంటలపాటు ధర్నా నిర్వహించారు. మృతుని కుటుంబానికి ఏదైనా హామీ ఇచ్చేంత వరకు ధర్నా నుంచి లేచేది లేదని అఖిలపక్షాల నేతలు హెచ్చరించగా, మృతుని కుటుంబం నుండి ఒకరికి పారిశుద్ధ్య కార్మికునిగా నియమించుకుంటామని మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి హామీ ఇచ్చారు. డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్‌లు విద్యుదాఘాతంతో ట్రాక్టర్ మెకానిక్ శేఖర్ మృతి చెందిన విషయాన్ని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దృష్టికి తీసుకురాగా ట్రాన్స్‌కో శాఖనుండి రూ.5 లక్షలు నష్టపరిహారం ఇప్పిస్తారని హామీ ఇచ్చినట్లు తెలపడంతో ధర్నాని విరమించారు.



# బాసర ట్రిపుల్ ఐటికి మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*





తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని అనంతారంలోని తెలంగాణ రాష్ట్ర ఆదర్శ పాఠశాలకు చెందిన నిమ్మనగోటి నందిని, కందిమల్ల అక్షిత బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ ప్రవేశాలకు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రిన్సిపల్ వేముల బాలరాజు ఒక ప్రకటనలో తెలిపారు. తిరుమలగిరి మండలంలోని ఇద్దరు ఒకే పాఠశాల నుండి ఎంపిక కావడం గర్వకారణమన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం అభినందించారు.

# తొండలో మిని ఫంక్షన్‌హాల్‌కు శంకుస్థాపన

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*



తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామపంచాయతీలో కబంద వనం వెంచర్ ద్వారా గ్రామపంచాయతీకి పది శాతం కేటాయించబడిన ఎకరం 30 గుంటలలో దాతల సహకారంతో మిని ఫంక్షన్‌హాల్ ఏర్పాటు చేస్తున్నామని ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత తెలిపారు. కీ.శే.గుండు వెంకటేశం లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు గుండు యాదమ్మ బండారి కోటిలింగం, అవిరెణి శశిరేఖ, బండారి రవితేజ, రాహుల్, నీతిక సహకారంతో సోమవారం నాడు శంకుస్థాపన చేశామన్నారు. గ్రామపంచాయతీకి మిని ఫంక్షన్‌హాల్ నిర్మించడానికి ముందుకు వచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాతవాహనరావు, కార్యదర్శి యాకుబ్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి రామాంజనేయులు, గోపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గురువులను గౌరవించాలి, పూజించాలి

## - కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ

*మేళ్ళచెరువు జూలై 3 ప్రభాతవార్త*

స్థానిక శ్రీసాయిబాబా ఆలయంలో సోమవారం వ్యాసపూర్ణిమ, గురుపూర్ణిమ ఉత్సవ కార్యక్రమాలలో ఆలయ వ్యవస్థాపకులు, శాశ్వత చైర్మన్ కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ తమ గురువులను గౌరవించాలని, పూజించాలన్నారు. సాయినాథునికి, దత్తాత్రేయునికి, వ్యాసమహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో జలాభిషేకం, పాలాభిషేకం, పంచామృతాభిషేకములు, సాయిపుష్పార్చన, అష్టోత్తర శతనామార్చన, సాయినామపారాయణము, సాయిసచ్చరితపారాయణము, శ్రీగురుపాదుకాపూజ, కలశాభిషేకం, అ ఖండ హారతి, విశేషంగా పల్లకీ ఊరేగింపు, గురువులకు వేద ఆశీర్వచనం, సత్కారం, అన్నప్రసాదవితరణ, పల్లకీ సేవలు, గుడిసేవలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కర్నాటి లక్ష్మీనర్సింహారెడ్డి, నేర్నకంటి బుచ్చయ్య, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సురేందర్‌శర్మ, లక్ష్మీనర్సింహాచార్యులు, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వస్త్రదానం

*మేళ్ళచెరువు జూలై 3 ప్రభాతవార్త*

స్థానిక శ్రీనాగార్జున గ్రామీణబ్యాంక్ ప్రాంగణంలో సోమవారం గురుపూర్ణిమ సందర్భంగా శ్రీరామదూత ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వస్త్రదాన కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీరామదూతస్వామివారికి విశేష అర్చనలు, పూజలు నిర్వహించి హారతులను సమర్పించారు. ఈ కార్య క్రమాలలో కుమారస్వామి, పవిత్రమ్మ, శ్రీదేవి, గోపి, శంకరాచారితోపాటు ట్రస్ట్ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ కార్మికులకు పెంచిన వేతనం వెంటనే చెల్లించాలి:

**కేతేపల్లి, జులై 3, ప్రభాతవార్త:**

కేతేపల్లి మండల కేంద్రములో సోమవారం జరిగిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సంఘం మండల కమిలటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కమిటి సభ్యులు ఆదిమల్ల సుధీర్ పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులకు అప్పులు చేసి పుస్తెలు తాకట్టు పెట్టి మరి విద్యార్థులకు భోజనం వండి పెట్టడం జరుగుతుంది. ప్రభుత్వం వెంటనే స్పందించి మెను చార్జీలు పెంచాలి పెండింగ్ బకాయిలు చెల్లించాలి. పెరిగిన వేతనం వెంటనే చెల్లించాలి కార్మికులకు పని భద్రత కల్పించాలి. ప్రమాద భీమా ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. గ్రామాలలో రాజకీయ పార్టీల నాయకుల నుండి ఎలాంటి వేదింపులు లేకుండా చూడాలి.కార్మికులను మార్చుడు పద్ధతిని రద్దు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం అధ్యక్షులు



కార్యదర్శులు కోనేటి ముత్తమ్మ, బొజ్జ ఎల్లమ్మ, నాయకురాలు సునీత, స్వరాజ్యం, కవితలు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**తుంగతుర్తి 03 ప్రభాతవార్త**

మండలంలో ఆరాధ్య ఫౌండేషన్ సేవా ద్వారా చేపట్టే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా ఇన్‌చార్జి పోతరాజు సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఆరాధ్య ఫౌండేషన్ సభ్యుల మండల కమిటీలో పాల్గొని మాట్లాడారు. తమ సంస్థ ఎల్లప్పుడు పేద ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోని వారికి సేవా చేసేందుకు తాము ఎల్లప్పుడు ముందు వరుసలో ఉంటామన్నారు. ప్రతి పేద వారిని ఆదుకోవడమే ఆరాధ్య ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా పేద ప్రజలను ఆదుకుంటున్నామన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల ఆరాధ్య ఫౌండేషన్ అధ్యక్షులుగా అంబటి రాములు, గౌరవ అధ్యక్షులుగా పాండురంగచార్యులు, ఉపాధ్యక్షులుగా కటకం వెంకన్న, చీకటి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా కూరపాటి వెంకటేష్, కార్యదర్శిగా పోతరాజు సురేష్, శ్రీను, పోలేపాక అంజయ్యలతో పాటు యూత్ కమిటీ అధ్యక్షులుగా కొమ్ము జయరాజ్, కార్యదర్శిగా అంబటి ప్రసన్నలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంబటి



రాములు మాట్లాడుతూ మండలంలో ఆరాధ్య ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్, జిల్లా ఇన్‌చార్జి పోతరాజు సురేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోడుభూముల పట్టాల పంపిణి

**త్రిపురారం,3జులై,ప్రభాతవార్త:**



పోడు భూములను నమ్ముకుని వాటిని అభివృద్ధి చేసి వాటితో వచ్చే ఫలసాయంతో కుటుంబాలను పోషించుకుంటున్న గిరిజనులకు,ఆ భూముల పట్టాలు ఇవ్వడంతో హక్కుదారులుగా మారారని ట్రైకార్‌చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోడు భూముల పంపిణిలో భాగంగా సోమవారం మండలంలోని అంజనపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోగల పాల్తి తండాలోని పోడు రైతులకు ఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలో రాంచందర్‌నాయ్ నిడమనూరు ఏఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డితో కలిసి పట్టాలు పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అప్పలమ్మగూడెం, లోక్యాతండా, డొంక తండా,కాపువారిగూడెం, మాటూరు,పలుగుతండా, మాటూరు గ్రామాలలోని 211 ఎకరాలను ఆయా గ్రామాల్లో గ్రామసభల్లో గుర్తించిన అర్హులైన రైతులకు పంపిణికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పాల్తీతండాలో 37మంది రైతులకు 89.15ఎకరాల భూమికి సంబందించిన పట్టాలను లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్, తహశీల్దార్ కెసి.ప్రమీల, ఎన్‌ఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, సర్పంచ్ అవిరెండ్ల వీరయ్య, పంచాయితీ కార్యదర్శి జానపాటి ఝాన్సీ ,తదితరులు ఉన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**తుంగతుర్తి 03 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దేవునిగుట్ట తండాలోని సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు దేవాలయాన్ని సుందరంగా అలంకరించారు. సాయి నామస్మరణతో దేవాలయం పులకరించిపోయింది. ఈ సందర్భంగా భక్తులు సాయి పాటలు పాడుతూ భక్తులను అలరింపజేశారు. ఉదయం సాయిబాబాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సాయిబాబాను పల్లకిపై ఊరేగించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గుగులోతు బాలాజీ, యనగందుల గిరి, చర్లపల్లి శంకర్, గాజుల మహేందర్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు


**త్రిపురారం,3జులై,ప్రభాతవార్త:**



ఆషాడ పూర్ణిమను గురుపౌర్ణమిగా జరుపుకోవడంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని స్థానిక సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పుస్కరించుకుని స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో పురవీధులలో ఊరేగించారు .వేదపండితులు గురుపౌర్ణమి విశిష్ట తను, ప్రాధాన్యత, విశేషాలను తెలియజేశారు .ఆదిగురువు తల్లి తరువాత స్థానంలో ఉన్న గురువులు త్రిమూర్తులైన బ్రహ్మ విష్ణ,మహేశ్వరుల స్వరూపులని,ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు,మంచి చెడులు నేర్పిన గురువులను పూజిస్తే మంచి జరుగుతుందని అన్నారు. గురువును భగవంతుడికి, భక్తునికి అనుసంధానకర్తగా పేర్కొన్నాయి ఇతిహాసాలు, పురాణాలు.దేవి ఉపాసకులు ఎల్లయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ఎంపిపి అనుముల పాండమ్మ, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి,కవిత దంపతులతో పాటు పలువురు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి.స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## అండగా ఉంటాం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గురువయ్యయాదవ్

**త్రిపురారం,3జులై,ప్రభాతవార్త:**



మండలంలోని అల్వాల్‌పాడు గ్రామానికి చెందిన బొలిగొర్ల వెంకన్న ఇటీవల హత్యకుగురికావడంతో ఆయన కుటుంబాన్ని సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గురువయ్యయాదవ్ పరామర్శించారు మృతుని కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోషులు ఎంతటివారైనా శిక్షింపబడతారని కుటుంబ సభ్యులు అధైర్యపడకుండా, ధైర్యంగా ఉండాలని, మేము అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంట సర్పంచ్ చెవుల రామయ్య యాదవ్, నాయకులు గుడిపాటి మట్టయ్య,గుడిపాటి వెంకన్న, రాంబాబు, లింగయ్య,సైదానాయక్ ,తదితరులు ఉన్నారు.

## మాజీ శాసన సభ్యులు వేదాస్ వెంకయ్య ఆధ్వర్యంలో జనగర్జన సభ విజయవంతం

**కేతేపల్లి, జులై 3, ప్రభాతవార్త:**

ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన జనగర్జన సభకు నకిరేకల్ నియోజకవర్గం నుండి మాజీ శాసన సభ్యులు వేదాస్ వెంకయ్య ఆధ్వర్యంలో వేదాస్ శ్రీధర్‌కుమార్ పర్యవేక్షణలో 100 వాహనాలు పైగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జన గర్జన సభకు వెళ్ళి విజయవంతం చేయటం జరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం పోలీస్ అధికారులతో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను సభకు వెళ్ళకుండా అడ్డుకోవాలని చూసిన పోలీస్ వలయాలను ఛేదించుకుంటూ సభకు హాజరైనారు. వీరికి టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి యూసుఫ్‌జానీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం భవనానికి శంకుస్థాపన

**గుర్రంపోడ్, జులై 3, ప్రభాతవార్త:**



గుర్రంపోడ్ మండలం పోచంపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం భవనానికి ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, సర్పంచ్ గుత్తా తిరుమల్‌రెడ్డి, ఎంపిటిసి శేఖర్‌రెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షులు తేలుకుంట్ల కురుమారెడ్డి, మాజీ వైస్ ఎంపిపి పూల సత్యనారాయణ, కార్యదర్శి శంకర్, మాజీ సర్పంచ్ నిమ్మల అంజిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బొంగరాల శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షులు పోలేని నరసింహ, సీనియర్ నాయకులు మాచిన వెంకట్‌రెడ్డి, సోమ రాములు, వెన్న భూపాల్‌రెడ్డి, పోలేని పెంటయ్య, నిమ్మల వెంకట్‌రెడ్డి, నిమ్మల యాదగిరిరెడ్డి, పూల సైదులు, పోలేని శ్రీను, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పర్వేదుల పాఠశాలకు రూ.40వేల విలువ గల పాఠ్యపుస్తకాల పంపిణీ

**పెద్దవూర, జూలై 3 ప్రభాతవార్త:**



పర్వేదుల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో స్థానిక సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి సోమవారం రూ.40వేల విలువ గల పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకరావాలన్నారు. తాను చదువుకున్న పాఠశాలకు పుస్తకాలు అందించడం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార ్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, రామకృష్ణ, నరేష్, పూలునాయక్, భిక్షం, మహేష్, విష్ణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టాలి

**అడ్డగూడూరు 03 ప్రభాతవార్త**



పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాజకీయ అధికారం ద్వారానే బిసిల అభివృద్ధి సాధ్యమని న్యాయమైన వాటా లభించనంత వరకు సామాజిక న్యాయం సాధ్యం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు తుప్పతి బీరప్ప, అనంతుల దేవాంజీ, సైదులు, లక్ష్మయ్య, లింగాల రామస్వామి, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోడు పట్టాల పంపిణీలో..రీ సర్వే చేపట్టాలని అర్డీఓకు వినతి

*మిర్యాలగూడ రూరల్, జూలై 3 ప్రభాతవార్త*

పోడు పట్టాల పంపిణీలో నిజమైన లబ్దిదారులకు మొండి చేయి చూపి అనర్హులకు పట్టాలు పంపిణీ చేశారని, ఈ అవకతవకలపై రీ సర్వే జరపాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం అధ్వర్యంలో సోమవారం అర్డీఓకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నియోజకవర్గంలోని దామరచర్ల మండల పరిధిలో 826 సర్వే నెంబర్ ఫారెస్ట్ భూములలో ఏళ్లతరబడి సేద్యం చేస్తున్న వారిలో కొందరికి మాత్రమే పట్టాలు అందించారని, నర్సాపురం గ్రామానికి సంబంధించినటువంటి రైతులకు పట్టాలు ఇవ్వకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అరోపించారు. ఇప్పటికే ఐదు నుండి 20 ఎకరాలు ఉన్న వారికి, ఒక ప్రభుత్వ ఉద్యోగికి, పశువుల డాక్టర్‌కు పోడు భూమి లేకున్నా వారికి రెండు ఎకరాల పోడు పట్టా వచ్చిందని అరోపించారు. పోడు పట్టాల పంపిణి చేయడంలో పూర్తిస్థాయిలో అవకతవకలు జరిగాయని, వెంటనే రీ సర్వే చేసి



రైతులందరికి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సమితి సభ్యురాలు డి.శాంత, జిల్లా యాదగిరి, ఎంకుమారి, చందన, మల్లేశ్వరి, రాజ్యు, మంత్రియా తదితరులు పాల్గొన్నారు.

# వేములపల్లి ఎంపిడిఓగా గార్లపాటి జ్యోతిలక్ష్మీకి అదనపు బాధ్యతలు

*వేములపల్లి, జూలై 3 ప్రభాతవార్త*

వేములపల్లి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారిగా మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మీ సోమవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇప్ప టివరకు వేములపల్లి పనిచే స్తున్న అజ్మీం ాదేవిక సుమారు 20రోజు లపా టు సెలవుపై వెళ్లగా ఆమె స్థానంగా ఇంచార్జి ఎంపి డిఓగా ప్రస్తుతం మిర్యాలగూడ ఎంపి డిఓగా పనిచేస్తున్న గార్లపాటి జ్యోతిలక్ష్మీ అదనపు బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలానికి చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో మండలంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పనులను వేగవంతం చేసేందుకు తనవంతు కృషిచేస్తానని ఆమె తెలిపారు.



# ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల వసూలు..

## -పట్టించుకోని విద్యాశాఖాధికారులు: జీడయ్యయాదవ్

*మిర్యాలగూడ క్రైం, జూలై 3 ప్రభాతవార్త*

మిర్యాగూడ పట్టణంలోని కార్పొరేట్ సంస్థలైన శ్రీచైతన్య, నారాయణ పాఠశాలలు లక్షల రూపాయాల్లో ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్‌రావుకు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ అధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా లక్షల రూపాయాల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖాధికారి , మండల విద్యాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. విద్యాహక్కు చట్టం నిబంధనలను ఉల్లంగిస్తున్నారన్నారు. తక్షణమే తరగతి వారీగా తీసుకుంటున్న ఫీజుల



వివరాలను అన్ని పాఠశాలల్లో నోటీసుబోర్డులపై ఉంచాలని కోరినట్లు తెలిపారు. అయన వెంట మాలమహానాడు విద్యార్థి విభాగం జాతీయ ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి సురేష్, శంభయ్యమాదిగ, చంద్రబాబు, శ్రీను, కాశయ్యలున్నారు.

# ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీలోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సాయిబాబా ఆలయం నందు ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి వేడుకలను ఆలయ చైర్మెన్ అర్జున్‌రావు, కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేసి గురు పౌర్ణమి సందర్భంగా వేకువజామున అభిషేకంతో ప్రారంభమై కాగడ హారతి, మధ్యాహ్న హారతి అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు వెంకన్న, అశోక్‌రెడ్డి, సోమయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పౌర్ణమి వేడుకలు..ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ క్రైం, జూలై 3 ప్రభాతవార్త*



గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని సాయిబాబామందిరంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయిబాబాకు పంచామృతాలతో అభిషేకం, నిత్య పూజలతో పాటు, కాగడ హారతి, నిరంతర బాబా పారాయణం అలపించారు. సాయినాథుడి పల్లకి సేవలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుసమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు హాజరు కాగా అలయ కమిటి వారిని సాదరంగా అహ్వానించారు. ప్రత్యేక పూజలు అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి సైదులుయాదవ్, నూకల హన్మంతరెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, అన్నభీమోజు నాగార్జునాచారి, సాయిదత్త అశ్రమ కమిటి అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, మట్టయ్య, సోమయ్య, ప్రతాప్, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం సరఫరాలో బయో మెట్రిక్ విధానం అమలు..

## -రేషన్ డీలర్లు హర్షం

*మిర్యాలగూడ క్రైం, జూలై 3 ప్రభాతవార్త*



గోదాముల నుండి డీలర్లకు బియ్యం సరఫరాలో బయో మెట్రిక్ విధానం అమలు చేయడం పట్ల మిర్యాలగూడ డివిజన్ రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు వైద్యుల సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పగిలి వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ అధ్యక్షులు హైమద్, పట్టణ అధ్యక్షకార్యదర్శులు వెంకటేష్, మనోహర్‌లు మిర్యాలగూడ ఐ.ఎం.జి పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ఈపాస్ యంత్రాన్ని ప్రారంభించారు. డీలర్ల సంక్షేమం కోసం ప్రభుత్వ కమిషన్ పెంపు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు మేనేజర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపండి

## -మండల అధ్యక్షులు వీరయ్య

*మిర్యాలగూడ రూరల్, జూలై 3 ప్రభాతవార్త*



అరకొర వేతనాలతో ఉన్న తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అర్హతల ప్రకారం ఉద్యోగన్నతి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు చొరవ చూపాలని గ్రామపంచాయతీ కార్మికులు కోరారు. ఈ మేరకు సిఐటియూ, ఎఐటియుసి, టిజిపికెబియు, ఐఎఫ్‌టియుల సంయుక్త అధ్వర్యంలో మా న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు చేపట్టిన దశల వారి ఉద్యమంలో భాగంగా సంఘం మండల అధ్యక్షులు చెన్నబోయిన వీరయ్య అధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిఓ వీరారెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మల్టీపర్పస్ వర్కర్ విధానంతో పంచాయతీ కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని, పిఅర్సీలో ప్రకటించిన విధంగా కనీస వేతనాన్ని అమలు చేయడంతో పాటు, అర్హులైన వారందరినీ క్రమబద్దీకరిచాలని ప్రత్యేక గ్రాండ్ ద్వారానే వేతనాలను అందించాలని, జనాభా ప్రాతిపదికన కార్మికులను నియమించి పెండింగ్ వేతనాలతో పాటు ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైదులు,బుచ్చయ్య, వీరస్వామి, సైదయ్య, నాగయ్య, లక్ష్మయ్య, , సైదమ్మ, వెంకేశ్వర్లు, వి.సైదులు, కోటయ్య, శ్రీను, సరస్వతి,శివ తదితరులు పాల్గొన్నారు.

# సంఘమిత్ర సేవలు అభినందనీయం

*ఆలేరు, జూలై 3, ప్రభాతవార్త:*

సంఘమిత్ర సేవా సమితి ఆద్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయమని సంఘమిత్ర సేవా సమితి అధ్యక్షులు బొట్ల సంపత్ అన్నారు. సోమవారం సంఘమిత్ర సేవా సమితి ఆధ్వర్యంలో మూడవ విడత బాగంగా ఆలేరు పట్టణానికి చెందిన 39 మంది లబ్దిదారులకు కంటి ఆపరేషన్లు పుష్పగిరి కంటి హాస్పిటల్‌లో జూన్ 30వ తేదీన జైన్ చేయడంతో మొత్తం 65 మంది ఉచిత కంటి ఆపరేషన్ ఆపరేషన్లు విజయవంతంగా ముగిసాయని తెలిపారు. దీనికి సహకరించిన సంఘమిత్ర సభ్యులకు ప్రత్యేక



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర జిల్లా ప్రధాన కార్యదర్శి కంతుల శంకర్, ప్రభు, కుళ్ల సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత: బింగి గణేష్

*ఆలేరు, జూలై 3, ప్రభాతవార్త:*

తెలంగాణ విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆలేరు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు బింగి గణేష్ అన్నారు. సోమవారం రోజున స్థానిక జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ఆవరణంలో మధ్యాహ్నం భోజనం తనిఖీలు, వివిధ వసతులను ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన ఒకటవ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు నాణ్యమైన విద్యను అందేలా కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రస్తుతం పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగిళ్ల రాజు, కటకం బాలరాజు, అందె బారత్, పర్షి నరేష్, బాసాని ప్రశాంత్



తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్లను నియమించాలి

*పెన్‌పహాడ్, జూలై 3, ప్రభాతవార్త:*



ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్ నియమించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ వరకాల అంజయ్య అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పాఠశాల స్కావెంజర్ లేక పాఠశాల ఆవరణ పరిశుభ్రత, మరుగుదొడ్ల దుర్వాసన బారిన పడుతున్నాయని ఆయన అన్నారు. కొన్ని పాఠశాలలో తరగతి గదులు విద్యార్థులు శుభ్రపరుస్తున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రతి పాఠశాలలో స్కావెంజర్స్ నియమించి పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

# తిప్పర్తి ఎస్ఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

*తిప్పర్తి, జూలై 3, ప్రభాతవార్త:*

తిప్పర్తి ఎస్సై ధర్మ నా కుమారున్ని వ్యక్తిగత కక్షతో విచక్షణ రహితంగా నా..నా దుర్భాశలాడుతూ తీవ్రంగా కొట్టినారు. దీనితో మనస్థాపానికి గైరైనా కుమారుడు కొత్త సతీష్ శుక్రవారం ఇంటి వద్ద క్రిమి సంహారక మందు సేవించి ప్రాణాపాయ స్థితిలో నల్లగొండలోని హాస్పిటల్ చికిత్స తీసుకుంటున్నాడు. కావున తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కొత్త సతీష్ తల్లి కొత్త నాగమ్మ, తిప్పర్తి సర్పంచ్ రమేష్ సోమవారం నల్లగొండలోని ఎస్పి అపూర్వరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిప్పర్తి ఎస్సై ఎన్.ధర్మ తిప్పర్తి సెంటర్ మా కుమారుడైన కొత్త సతీష్ మిల్క్ సెంటర్‌కు వెళ్ళి వస్తుంటే అకారణంగా తీవ్రంగా కొట్టినాడు. ఎందుకు కొడుతున్నారని అడుగగా సెంటర్‌లో తిరుగవద్దని హెచ్చరించారు. నా బిడదన, అల్లుడు నా అల్లుని తల్లి అటువైపుగా వెళ్తున్నా నా కుమారుడు సతీష్ తరచు గొడవ ఎందుకు పడతారని హెచ్చరించినాడు. ఇట్టి విషయమై నా అల్లుడు నా కుమారునిపై తన తల్లిని కొట్టినాడు తన తల్లితో రేక మలమ్మ తప్పుడు ఫిర్యాదు ఇప్పించినాడు. దీనితో ఎస్ఐ నా కుమారున్ని స్టేషన్‌కి పిలిపించి నానా దుర్భాశలాడుతూ ఎన్‌కౌంటర్ చేస్తానని బెదిరిస్తూ థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ 3 రౌండ్లు కానిస్టేబుల్ సహాయంతో తీవ్రంగా కొట్టించారని తెలిపారు. నేను



తిప్పర్తిలో ఉన్నన్ని రోజులు నీవు ఊరిలో పడవద్దని అంటూ బెదిరించారని తెలిపారు. దీనిలో మనస్తాపానికి గురై భయంతో జూన్ 30వ తేదిన క్రిమిసంహారక మందు సేవించినాడు. అపస్మారకస్థితిలో ఉన్న నా కుమారున్ని ఇరుగు పొరుగు వాళ్ళ సహకారంతో నల్లగొండలోని నిమ్స్ రివర్ హాస్పిటల్ చేర్పించినట్లు తెలిపారు. నా కుమారుడు క్రిమి సంహారక మందు సేవించుటకు కారకుడు తిప్పర్తి ఎస్ఐ ఎన్.ధర్మ అని అన్నారు. కావున తగు విచారణ చేసి తగు చర్యలు తీసుకోగలరని కోరారు.

# అన్నారంలో పోస్టల్ ఆవిష్కరణ

*పెన్‌పహాడ్, జూలై 3, ప్రభాతవార్త:*



మన ప్రియతమ నాయకులు సూర్యాపేట శాసనసభ్యులు, రాష్ట్ర ఇందన వనరుల శాఖామాత్యులు శ్రీయుతులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నేడు ఉదయం 8 గంటలకు పెన్‌పహాడ్ మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్యనాయకులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడతారని సర్పంచ్ దనియాకుల కోటమ్మ సత్యనారాయణ అన్నారు. సోమవారం గ్రామంలో పోస్టల్ ఆవిష్కరించి మాట్లాడారు. జగదీషన్న కప్ క్రీడోత్సవాలు పెన్‌పహాడ్ మండలంలో 5, 6 తేదీలలో జరగనున్నందున క్రీడల ఏర్పాట్ల గురించి మనందరికీ తగిన సూచనలు చేస్తారని, అన్ని గ్రామాలో జగదీషన్న కప్ పోస్టర్లు ఈ రాత్రికే అతికించాలని ఆట స్థలాలు సిద్ధం చేసుకోవాలని టెలీ కాన్ఫరెన్స్ సమయానికి మీరంతా సిద్దంగా ఉండాలని కోరుచున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు కేరాఫ్‌గా మారుతున్న నల్లగొండ నుండి కొండమల్లేపల్లి రోడ్డు

*గుర్రంపోడ్, జూలై 3, ప్రభాతవార్త:*

ప్రతిరోజు కొండమల్లేపల్లి నుండి నల్లగొండకు వందల సంఖ్యలో వాహనాలు చిన్నవి పెద్దవి వెళుతూ వస్తుంటాయి. కానీ వాహనాలు వెళ్ళేటటువంటి దారి రోడ్డు మొత్తం గుంతలు గుంతలుగా ఉండటం వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయి. గత కొన్ని రోజులు క్రితం పిట్టలగూడెం స్టేజి సమీపంలో ఒక ఉపాధ్యాయుడు గుంతను చూసుకోకపోవడం వల్ల బైక్ నుంచి కింద జారిపడి తీవ్రంగా గాయపడ్డారు. ఇలాంటి అనార్థలు ఎన్నో జరుగుతున్నాయి. గుర్రంపోడ్ మండల కేంద్రం పరిధిలో గల వంతెన మీద ఉన్న రోడ్డు గుంతలు చాలా పెద్దవిగా ఉండటం వల్ల వాహనదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలంలో ఆ గుంతలలో నీరు చేరి ఉండటం వల్ల వాహనదారులు గుర్తించలేకపోవడం వల్ల ఎన్నో అనర్థాలను చూడవలసి వస్తుంది. ఇకనైనా అధికారులు



స్పందించి ఈ రోడ్డును పున:నిర్మాణం చేయించగలరని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఫార్మకంపెని అనుమతులు రద్దు చేయాలి

*మునుగోడు, జూలై 03 ప్రభాతవార్త :*



మునుగోడు మండలం కిష్టాపురం గ్రామంలో ఫార్మా కంపెని అనుమతులు రద్దు చేయాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష సోమవారం 74వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా దీక్షకు ఇప్పర్తి గ్రామానికి చెందిన యువకులు మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రజలకు నష్టం కలిగించే ఫార్మా కంపెనిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫార్మా వ్యతిరేక కమిటి అధ్యక్షులు ఎంపిటిసి భీమనబోయిన సైదులు, కిష్టాపురం గ్రామ కమిటి అధ్యక్షులు నందిపాటి వెంకన్న, ఇప్పర్తి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బిజెపి సీనియర్‌నాయకుడు మృతి


*కొండమల్లేపల్లి, జూలై 3 ప్రభాతవార్త*

అనారోగ్యంతో బిజెపి సీనియర్ నాయకుడు సోమవారం మృతిచెందాడు. సోమవారం ఉదయం ఛాతిలో నొప్పి వస్తుండటంతో దేవరకొండలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లగా వైద్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లమని సూచించడంతో హైదరాబాద్‌కు వెళ్లి హాస్పిటల్‌కు వెళ్తుండగా మృతిచెందాడు. ఆయన భౌతిక కాయానికి పలువురు బిజెపి నాయకులు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కేతావత్ లాలూ నాయక్, నక్క వెంకటేశ్వర్లు, ఏటి కృష్ణ, సురేష్ కుమార్, చెన్నమోని రాములు, బొడిగె సాంబశివగౌడ్, చెన్నగోని శివ, సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి సలహాదారుడు యుగేంధర్ రెడ్డి కేసాని లింగారెడ్డి, మాజీ ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, ఉపసర్పంచ్ గంధం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాలునాయక్ జన్మదిన వేడుకలు

*కొండమల్లేపల్లి, జూలై 3 ప్రభాతవార్త*



దేవరకొండ మాజీ శాసనసభ్యులు బాలునాయక్‌కి కొండమల్లేపల్లి యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం స్థానిక దేవరకొండ మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో వారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొర్ర రాంసింగ్‌నాయక్, చింతకుంట్ల ఉపసర్పంచ్ యేకుల సురేష్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఎండి ఖదీర్, గుర్రపు తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమావత్ సేవనాయక్, మోత్యానాయక్, భాస్కర్ నాయక్, రమేశ్ నాయక్, పిల్లి కృష్ణయాదవ్, శివ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణీ

*నాంపల్లి, జూలై 3 ప్రభాతవార్త*

మండలంలోని పసు నూరు గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని పేదరికంలో ఉన్న ఆరాం చింటూ, జెస్సీ అనే చిన్నారులకు ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త గురిజ మహేష్ హెల్పింగ్ హ్యాండ్స్ టు నీడి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వారికి స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్‌ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారి చదువుకు సంబంధించి సహాయ సహకారాలు అవసరం నిమిత్తం అందజేసామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మొగుదాల పార్వతమ్మ, బుషిపాక శాంతికుమార్, పానగంటి మహేష్, వెలుగు సొసైటీ రూరల్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ మంగి మహేష్, కాటిక రమేష్, మంగి ముత్తయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలిః పీఆర్‌టీయు

*హాలియా, ప్రభాతవార్త. జూలై 3ః*

ఉపాధ్యాఉల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీఆర్‌టీయు రాష్ట్ర అసొసియేషన్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తిలు డిమాండ్ చేశారు. సోమవారం హాలియాలోని జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో 2023-24 సంవత్సరానికి పీఆర్‌టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నూతన పీఆర్‌సీ కమిటీ వెంటనే చేయాలని, సత్వరమే బదిలీలు, ప్రమోషన్లు జరపాలని, పెండింగ్ బిల్లులు క్లీయర్ చేయాలన్నారు. అదే విధంగా సీపీఎస్ రద్దు చేసి ఎంతో కాలంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. మండల అధ్యక్షులు గుర్రం రవి, ప్రధాన కార్యదర్శి మంచికంటి మధు అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బాధ్యులు చిలకరాజు శ్రీనివాస్, పాంపాటి అరవింద్‌కుమార్, సైదులురావుగౌతమ్, సోమగాని శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు




నెమలి వెంకట్‌రెడ్డి, చంద్రుడునాయక్, అహ్మద్, ఉపాధ్యాయులు చంద్రయ్య, భాస్కర్, ఫీరోజ్, వెంకటేశ్వర్లు, అంజయ్య, నాగేశ్వర్‌రావు, రాజా, పద్మావతి, జ్యోతిలక్ష్మి, గిరిజ, అస్మా తదితరులు పాల్గొన్నారు.

# సాయిమందిరంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

*హాలియా, ప్రభాతవార్త. జూలై 3ః*



హాలియాలోని షిరిడీ సాయిమందిరంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురుపౌర్ణమి వేడుకలకు భక్తులు భారీగా తరలిరాగా ఉదయం కాగడ హారతి అనంతరం 108 కలశాలకు పూజారులచే గణపతి, నవగ్రహ పూజ నిర్వహించి అనంతరం స్వామివారికి 108 కలశాలతో వచ్చిన భక్తులు అభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పురవీధుల్లో స్వామివారి శోభయాత్ర శోభాయానంగా భారీ కోలాటాల నడుమ అటపాటలతో నిర్వహించారు. శోభయాత్రలో పాల్గొన్న మహిళలకు డ్రా తీసి 21 మందికి పాలక మండలి చీరలు పంపిణీ చేశారు. అంతకు ముందు దేవాలయంలో దాతల పేర్లతో వారి సేవా తత్పరతను కొనియాడి వారిని సన్మానించారు. కార్యక్రమంలో ధర్మకర్త మిట్టపల్లి




సుబ్బారావు, అలయ అధ్యక్షులు తేలపోలు శేఖర్, కార్యదర్శి సక్రునాయక్, కోశాధికారి శివకుమార్, మున్సిపాల్ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, ఎడమ కాల్వ మాజీ చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, జిల్లా మిల్లర్స్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, రామాలయం చైర్మన్ మేడేపల్లి మోహన్‌రావు, మిట్టపల్లి వాసులు, వీరమళ్ల కృష్ణయ్య, అంజనేయులు, వెంపటి శ్రీనివాస్, పాంపాటి శ్రీను, కుక్కడపు రమేష్, వీరమళ్ల శ్రీను, ఊరే వేణు, లోకనాథం, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామచంద్రస్వామి అలయంలో మండలాభిషేకం

*హాలియా, ప్రభాతవార్త. జూలై 3ః*

హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో సోమవారం మండలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అలయంలో ఉదయం విశ్వక్షేణ అరాధన, పుణ్యావాహచనం, కంకణధారణ, మూలమంత్ర హోమం, నవకళాశాభిషేకం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ అనుపమరెడ్డి, పీఏసీఎస్ కొత్తపల్లి డైరెక్టర్ నల్లబోతు వెంకటయ్యయాదవ్, విశ్రాంత పీఈవో కీసరి యుగంధర్‌రెడ్డి, కీసరి రాంరెడ్డి, సాయికుమార్, పేరూరి గోవింద్, నల్లబోతు కొండలు, నరేష్, ప్రధాన అర్చకులు గోవర్ధన రాఘవాచార్యులు, యాజ్ఞాచార్యులు,



శ్రీరామచార్యులు, విజయ్‌కుమార్, అచార్య శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నిధులు దుర్వినియోగం చేసిన ఎంఈవోను సస్పెండ్ చేయాలి

*దేవరకొండ,3జులై,ప్రభాతవార్త:*

చందంపేట మండలం బొల్లారం గ్రామంలో పిల్లలు లేని ప్రాథమిక పాఠశాలకు మనూరు మనబడి ప్రణాళికలో నిధులు కేటాయించి,దుర్వినియోగం చేసిన చందంపేట ఎంఈవోను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆ సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు రమావత్ లక్ష్మణ్ నాయక్,బుడిగవెంకటేష్‌లు జిల్లా విద్యాశాఖ అధికారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్థానిక ఎమ్మెల్యే పేరు చెప్పుకుని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యేను మోసం చేస్తూ,గత రెండు సంవత్సరాల క్రితం మూతపడిన ప్రాథమిక పాఠశాలకు నాణ్యతలేని రూములు కట్టి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన చందంపేట మండల విద్యాధికారిని సర్వీస్‌నుండి తొలగించాలని వినతి పత్రంద్వారా కలెక్టరుకు తెలిపినట్లు వారు పేర్కొన్నారు.వినతి పత్రం ఇచ్చినవారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు దీపావత్ చందు, కొర్ర రాహుల్, సాయి, రవి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా బాలునాయక్ పుట్టినరోజు వేడుకలు

*దేవరకొండ,3జులై,ప్రభాతవార్త:*



దేవరకొండ మాజి ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చాంజ్.టిపిసిసి ప్రధాన కార్యదర్శి నేనావత్ బాలు నాయక్ పుట్టినరోజు వేడుకలను దేవర కొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు ఎన్వీటి సభ్యులతో కలిసి సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి బాలునాయక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్,కోశాధికారి కృష్ణ కిశోర్,ఉపాధ్యక్షులు మోహన్, చంద్రయ్య,జాల నరసింహారెడ్డి,బత్తుల అమర్,వైఎస్ కరుణాకర్, తాళ్ల సురేష్, డాన్స్‌మాస్టర్ క్రాంతి,రాక్ స్టాం రమేష్, డైరెక్టర్ వాసు,డాన్స్‌మాస్టర్ ఏడుకొండలు,జగన్ ,కరాటే మాస్టర్ ఆకాష్,నాగరాజు, శ్రీను,రాజు, సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

*కొండమల్లేపల్లి, జులై 3 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం ఎంపిపి దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మన కార్యాలయం-మన అందరి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దిశెట్టి సుధాకర్, వస్కుల బక్కలయ్య, అందుగుల లింగయ్య, అందుగుల ముత్యాలు, వరికుప్పల శ్రీనివాస్, ఎంపిటిసిలు రమావత్ రాణిరాజునాయక్, రమావత్ జగన్నాయక్, మాజీ ఎంపిటిసి శంకర్, దేవరోని తండా సర్పంచ్ రాకేష్ నాయక్, మంగతా నాయక్, మిద్దె సైదులు, రమేష్ నాయక్, రమావత్ గిరి, సేవానాయక్, ఎండి ఖధీర్, నాగేంద్ర, శంకర్, అనిల్, శివ, బధ్యానాయక్, మోత్యా, సక్రు, సైదులు, యాదయ్య, శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

*చిట్యాల, జూలై 3 ప్రభాతవార్త*



పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని పార్టీ ప్రమాద భీమా చెక్కును భాదిత కుటుంబ సభ్యులకు స్వయంగా వెళ్లి అందజేశారు. పట్టణ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఏరుకొండ మహేష్ గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. పార్టీ సాధారణ సభ్యత్వం కలిగి ఉండడంతో మహేష్ తండ్రి లక్ష్మయ్యకు రూ. 2 లక్షల చెక్కును నేడు స్వయంగా భాదితుని ఇంటికి వెళ్లి పంపిణీ చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్ సిలివేరు మౌనిక శేఖర్, బెల్లి సత్తయ్య, నాయకులు వనమా వెంకటేశ్వర్లు, గుండెబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యం

*చిట్యాల రూరల్, జూలై 3 ప్రభాతవార్త*



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యమని ఆ సంఘం మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పిఆర్‌టియు 2023-24 సంవత్సరానికి గాను సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుండ్రాంపల్లి, చిన్నకాపర్తి గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలు, పిట్టంపల్లిలోని ప్రాథమికోన్నత, సుంకెనపల్లి, ఏపూరు, పేరేపల్లి, బొంగోనిచెర్వు, చిన్నకాపర్తి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో సభ్యత్వాలను నమోదు చేయించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంఘం పిఆర్‌టియు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింగరావు, ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి గోలి స్లీవమ్మ, నరేందర్‌రెడ్డి, దయాకర్, కృష్ణ, కిరణ్, శ్యాంసుందర్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు

*నకిరేకల్, జూలై 03 ప్రభాతవార్త :*



నకిరేకల్ పట్టణంలోని శ్రీ షిర్డి సాయి మందిరంలో గురుపౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని భక్తులు భారీ సంఖ్యలో సాయినాథున్ని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందల సంఖ్యలో మహిళలు సాయి సత్యనారాయణ స్వామి వ్రతాలు చేశారు. మధ్యాహ్న హారతి, తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం సంధ్య హారతి, విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంలు వేరువేరుగా సాయినాధుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దేశంలోనే అతిపెద్ద పార్టీ టిడిపి

*నకిరేకల్, జూలై 03 ప్రభాతవార్త :*



దేశంలోనే అతిపెద్ద పార్టీ టిడిపి అని టిడిపి నకిరేకల్ నియోజకవర్గ యాతాకుల అంజయ్య అన్నారు. నకిరేకల్‌లో సోమవారం జరిగిన జనరల్ టిడిపి బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎలాంటి అవినీతి మచ్చలేని టిడిపిని ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అంతటి రాములుగౌడ్, ఉపాధ్యాక్షులుగా జెగ్గు బుచ్చాలు, చెట్టిపల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా నకిరేకంటి సతీష్, కార్యదర్శులుగా నిమ్మల సైదులు, యస్‌కే అక్బర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా మోలుగూరి సునీల్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి నక్క రాంభనేష్‌ముదిరాజ్, బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి దొమ్మాటి సైదులు, రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, నకిరేకల్ మున్సిపాలిటి పట్టణ అధ్యక్షులు పసుపులేటి కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## గురువును మించిన దైవం లేరు

### ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

*నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త*

మానవాళి జీవితానికి తొలి గురువు తల్లిదండ్రులు కాగా దేవాన్ని కూడా చూపగలిగే గురువును మించిన దైవం లేదని, గురువు అనుగ్రహం ఉంటే దేవాన్ని కూడా ప్రసన్నం చేసుకోవచ్చని బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నర్సింహాచార్యులు అన్నారు. సోమవారం గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా నార్కట్‌పల్లి ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో పూజ్యులు తన గురువులైన ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ గుండెపూడి జానకిరామశర్మకు ఉరుపూజోత్సవం నిర్వహించారు. గురుపూజోత్సవంలో భాగంగా జానకిరామశర్మ పాదాలకు అభిషేకం చేసి ఆయనను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పసునూరి దయాకర్, బండారు రమేష్, సంధ్య, దోసపాటి మధు, గుండు రమేశ్ టైలర్, గర్రె వెంకన్న, కుమ్మరికుంట్ల శంకరయ్య,, దోసపాటి రఘు, పసునూరి వెంకన్న , భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదలకు ఇండ్లు మంజూరు చేయాలి - సిపిఎం

*నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త*



పేదలకు అర్హులకు వెంటనే ప్రభుత్వం ఇండ్లను, ఇండ్ల స్థలాలను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల సిపిఎం నాయకులు , మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.ఆర్.వెంకటేశ్వర్లు, మండల మాజీ కార్యదర్శి గాలి నర్సింహ్మా, కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ గౌడ్, సోమనబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అర్చకులను మించిన గురువులేరు

*నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త*



గ్రామానికి అర్చకులను మించిన గురువులేరని, గ్రామానికి మంచిని కోరే వారు అర్చకులని మాండ్ర గ్రామ ఆర్ఎంపి డాక్టరు యాదగిరి దేవిక దంపతులు అన్నారు. సోమవారం గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలోని అర్చకులు బ్రహ్మశ్రీ ఉత్తరపల్లి నరసింహాచార్యులు కు గురుపూజోత్సవం నిర్వహించి శాలువాలతో సన్మానించి బంగారు ఉంగరాన్ని బహూకరించారు. హనుమద్భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## స్థానికుల ఉపాధికి గండి కొట్టొద్దు

*నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త*



గ్రామంలో ఏళ్ళనుండి నివసిస్తూ జీవనం సాగిస్తున్న వారి ఉపాధికి గండికొడుతూ చపకింద నీరులా విస్తరిస్తున్న మార్వాడి వ్యాపారులను నిలవరింపచేయాలని, గ్రామంలో వాళ్ళని షాపులు పెట్టన్వికుండా చూడాలని సోమవారం నార్కట్‌పల్లి వర్తక సంఘం సభ్యులు గ్రామ సర్పంచ్‌కు వినతి పత్రాన్ని అందజేసి విజ్ఞప్తి చేశారు.

## స్వామి వారి సన్నిధిలో సుదర్శన హోమం

*నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త*



మండలంలోని గోపలాయిపల్లిలో నెలవైఉన్న ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాలవేణుగోపాలస్వామి దేవాలయంలో పౌర్ణమి తిథి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో వేదోక్తంగా సుదర్శన హోమ కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతినెల పౌర్ణమిరోజున స్వామి వారి సన్నిధిలో సుదర్శన హోమం నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా గురుపౌర్ణమి పూజోత్సవం

*నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త*



గురుపౌర్ణమి పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని దేవాలయాల్లో కూడా ప్రత్యేక పూజార్చనలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలలో పాల్గొని తమ ఇష్టదైవాలను గురువులుగా భావించి పూజార్చనలు చేశారు. మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గురుపౌర్ణమి, ఆశాఢ మాసశాకాంబరీ ఉత్సవాలు, సోమవారం సందర్భంగా పరమశివునికి పంచామృతాభిషేకములు నిర్వహించిన అనంతరం ఆలయంలో నెలకొన్న శ్రీ సాయినాధుని సన్నిధిలో పంచామృతాభిషేకములు, సుగంధద్రవ్యాభిషేకములు, పుష్పాభిషేకములు, ప్రత్యేక పూజార్చనలు అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో భక్తులు నిర్వహించారు. అనంతరం భక్తుల సహకారంతో ఆలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కేంద్రం ఏర్పాటు చేయాలి

*నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త*

మండలంలో ఇటీవల కొత్తగా ఏర్పడిన పోతినేనిపల్లి గ్రామపంచాయితీ నందు ఆసరా పెన్షన్ చెల్లింపుల కేంద్రం ఏర్పాటు చేయాలని సామాజిక కార్యకర్త అక్షర వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్ భీంపాక సైదులు డిమాండ్ చేశారు. పోతినేనిపల్లి గ్రామంలో ఉన్నటువంటి వృద్ధ, వికలాంగులు మరియు ఒంటరి మహిళలు తమకు చెందుతున్న ఆసరా పెన్షన్ తీసుకోవడానికి పక్క గ్రామమైన యడవెల్లి గ్రామానికి వెళ్ళాల్సి వస్తుందని, కొన్ని సమయాలలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తితే మళ్ళీ అనేక వ్యయ ప్రయాసలకోర్చి అక్కడికి వెళ్ళడం తప్పడంలేదని, అందుకే గ్రామంలోనే పెన్షన్ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

## లయకారుని మాసకళ్యాణోత్సవం

*నార్కట్‌పల్లి, జూలై 3 ప్రభాతవార్త*



పౌర్ణమి తిథి సందర్భంగా ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మాస కళ్యాణోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి స్వామి వారి మహామండపంలో వేంచేయింపజేసి కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరిస్తూ కళ్యాణోత్సవాన్ని జరిపించారు. కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

*గుండాల ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయంలో గురు పౌర్ణమి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ.. ఆషాడ శుద్ధ పౌర్ణమిని, గురు పౌర్ణమి లేదా వ్యాస పౌర్ణమి అంటారన్నారు. హిందూ సంప్రదాయం ప్రకారం తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనన్నారు. ప్రత్యేక పూజలు క్షీరాభిషేకం శతఘటాభిషేకం పుష్పార్చనలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంచాల సుశీల, సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్, బాబా ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కృష్ణ, సూదగాని రామచంద్రయ్య గౌడ్, పాడిచేటి వెంకన్న, సిద్ధా రెడ్డి, నరసింహారెడ్డి రాస కచ్చుచల శేషాద్రి శ్రీనివాస్, శ్యామ్‌శెట్టి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో గిరిజన జీవితాల్లో వెలుగులు



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గిరిజన జీవితాల్లో వెలుగులు నిండాయని రాష్ట్ర విద్యుత్‌శాఖా మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. పోడు భూములకు పట్టాలిచ్చి ఆయన వారికి దేవుడు అయ్యాడని ఆయన కొనియాడారు. గిరిజన అటవీ నివాసితుల పోడు భూములకు పట్టాలిచ్చే కార్యక్రమాన్ని మంత్రి జగదీష్‌రెడ్డి నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభించారు. పోడు భూములకు తక్షణమే రైతుబంధు, రైతు భీమా వర్తించేలా ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాలు ఇచ్చారన్నారు. అంతే కాకుండా పోడు భూములపై ఎటువంటి కేసులు నమోదు అయినా ఎత్తివేతకు ప్రభుత్వం ఉపక్రమించిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవదార అని ఆ ప్రాజెక్టుపై అనుమానాలు ఉంటే మేడిగడ్డ మీద నుండి దూకితే కట్టింది లేనిది ఇట్టే తేలిపోతుందని మంత్రి జగదీష్‌రెడ్డి ఎద్దేవాచేశారు. అదే సమయంలో 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరాపై అనుమానాలు, అపోహలు ఉన్న వారెవరు అయినా 24 గంటల్లో ఏ నిమిషం అయినా విద్యుత్ వైర్లను ముట్టుకుంటే సరఫరా ఉంది లేనిది తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో రూ. 4వేలు ఫించన్ ఎందుకు ఇవ్వడం లేదని ఆయన నిలదీశారు. 2001 నాటికి తెలంగాణ ప్రాంతంలో దుర్బర దారిద్ర్యం తాండవించిందన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా, ఇంటింటికి మంచినీటి సరఫరా, మిషన్‌కాకతీయతో మత్తడి దూకుతున్న చెరువులు, సస్యశ్యామలంగా మారిన పంట పొలాలు, ఆధునిక దేవాలయాలుగా బాసిల్లుతున్న రైతు వేదికలు, కల్యాణ లక్ష్మి/షాదిముభారక్, కెసిఆర్ కిట్, గురుకులాల ఏర్పాటు, పాలనా వికేంద్రీకరణ కోసం నూతనంగా జిల్లాల ఏర్పాటు ప్రతి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు ద్వారా ప్రజలకు ముందుకు వైద్య సేవలు వంటి అద్భుతమైన పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆయన ప్రశంశించారు. జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ యం.సి.కోటిరెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, రవీంద్ర నాయక్, ఎన్.భాస్కర్‌రావు, ఎస్.పి. అపూర్వరావు, జిల్లా అటవీశాఖాధికారులు పాల్గొన్నారు.

**పోడు భూములకు పట్టాలిచ్చి గిరిజనానికి దేవుడయ్యాడు**

**10శాతం రిజర్వేషన్లతో గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపారు.**

**పోడు భూములకు తక్షణమే రైతుబంధు, రైతు భీమా**

**కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవాదార**

**నల్లగొండ జిల్లా కేంద్రంలో పోడు భూముల లబ్దిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి జగదీష్‌రెడ్డి**



# పోలీస్ గ్రీవెన్స్ డే



గ్రీవెన్స్‌లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పి కె.అపూర్వరావు

## బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలి

## సైబర్ నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులలో భూ సమస్యలు, భార్యభర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యలపైన పిర్యాదులు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత పిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే మారుతున్న కాలానికి అనుగునంగా సైబర్ నేరగాళ్ళు అమాయక ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారు. కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ మీ యొక్క వ్యక్తిగత వివరాలు ఇతరులకు తెలియజేయకూడదని అన్నారు.

# పోడు భూముల పట్టాల పంపిణీ పూర్తిగావించాలి





## గృహలక్ష్మి లబ్ధిదారులను ఎంపిక చేయాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్ శాంతికుమారి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** పోడు భూముల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని మరో నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని, స్థానిక ఎమ్మెల్యే, మంత్రులతో సమన్వయం చేసుకుంటూ త్వరగా పంపిణీ పూర్తి చేయాలని సీఎస్ శాంతికుమార్ సూచించారు. సోమవారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి, సిఎంఆర్ రైస్, బీసీ కుల వృత్తుల ఆర్థిక సహాయం,చ గొర్రెల పంపిణీ, గ్రామపంచాయితీల భవన నిర్మాణం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడారు. పోడు పట్టాలు అందించిన గిరిజనుల బ్యాంకు ఖాతా వివరాలు సేకరించాలని, వానాకాలం రైతు బంధు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌లకు ఆమె సూచించారు. జిల్లాలో నూతనంగా అటవుల ఆక్రమణ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 3 వేల ఇళ్ల చొప్పున గృహలక్ష్మి పథకం కింద లబ్దిదారులను ఎంపిక చేయాలని, గృహలక్ష్మి పథకం ధరఖాస్తుకు సంబంధించిన ప్రొఫార్మాను రెండు రోజుల్లో విడుదల చేస్తామని, స్వంత ఇంటి స్థలం ఉండి ఇళ్లు నిర్మించుకునే వారికి గృహలక్ష్మి కింద ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎరువులు, విత్తనాల కొరత రాకుండా కలెక్టర్ ప్రత్యేక మానిటరింగ్ చేయాలని, ప్రతి రోజూ స్టాక్ వివరాలు పరిశీలించాలని, ఎక్కడా కొరత రాకుండా జాగ్రత్త వహించాలన్నారు. ధరణిలో నూతన పట్టాదారులు 1.56 లక్షల మంది బ్యాంకు వివరాలు సేకరించి అప్‌డేట్ చేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు ప్రతి నెలకు లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలన్నారు. అయిల్ ఫామ్ సాగులో రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను వివరిస్తూ ప్లాంటేషన్ జరిగేలా చూడాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగుపై వ్యవసాయ విస్తరణాధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు. రైతులతో చర్చించి వెంటనే డ్రిప్, ప్లాంటేషన్, డిడి సేకరించాలన్నారు. ప్రభుత్వం గుర్తించిన భూమి పట్టాలను అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి పంపిణీ చేయాలని సీఎస్ ఆదేశించారు. జిల్లాల వారీగా పెండింగ్ పట్టాల పంపిణీపై సమీక్షించారు. జిల్లాలో 20 శాతం మేర రైస్ మిల్లులను తనిఖీ చేయాలని, ప్రతి రైస్ మిల్లుకు కేటాయించిన ధాన్యం, పూర్తి సామర్థ్యంతో రైస్ మిల్లు నడుస్తుందా తదితర అంశాలు పరిశీలించాలని, సెప్టెంబర్ 30 నాటికి పూర్తి స్థాయిలో పెండింగ్‌లో ఉన్న వానాకాలం 2022 పంట సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసేలా జిల్లా స్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీ కోసం రైస్ మిల్లులను తప్పనిసరిగా పూర్తి స్థాయిలో జరిగేలా చూడాలని ఆదేశించారు. బీసీ కుల వృత్తుల ధరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపిక నాలుగు రోజుల్లో పూర్తి కావాలని, అనంతరం ప్రతి నెలా 15వ తారీఖున ప్రజాప్రతినిధుల సమక్షంలో అర్హులకు లబ్ది చేకూరడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నెలా 15వ తేదీన ఎంపిక చేసిన అర్మల జాబితా నుండి లబ్దిదారులకు సహాయం అందిస్తామని తెలిపారు. రెండవ దశ గొర్రెల పంపిణీ కార్యక్రమం అమలుకు జిల్లాల వారీగా ప్రతి నెలా గ్రౌండ్ చేయాల్సిన యూనిట్లపై లక్ష్యాలు నిర్దేశించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బృందం ఆధ్వర్యంలో గొర్రెలు కొనుగోలు చేయాలన్నారు. రెండవ విడత పంపిణీ చేసే ప్రతి గొర్రెకు తప్పనిసరిగా జియో ట్యాగింగ్ చేయాలని, పంపిణీ చేసిన గొర్రెల యూనిట్ లబ్దిదారుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ జిల్లాలో జూలై చివరి నాటికి 2200 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యంగా పనిచేస్తున్నామని, వచ్చే రెండు, మూడు వారాల పాటు క్షేత్ర స్థాయిలో రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించి లక్ష్యం మేరకు ఆయిల్ ఫామ్ సాగు పూర్తి చేస్తామని, ప్రభుత్వం అందించే వివిధ సబ్సిడీలను వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిరణ్‌కుమార్, వ్యవసాయశాఖ అధికారి రామారావునాయక్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీధర్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పంచాయితీ అధికారి యాదయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి రాంపతి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన పిర్యాదులు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు



**సూర్యాపేట, జూలై 3, ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన పిర్యాదుల పరిష్కారంపై అదికారులు ప్రత్యేక శ్రద్ద చూపాలని జిల్లా కలెక్టర్ వెంకట్‌రావు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించాలని అదేవిధంగా పిర్యాదు పరిష్కార మార్గాన్ని స్పష్టంగా పిర్యాదుదారునకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 42 దరఖాస్తులు అందజేయడం జరిగిందని, దీనిలో తాసిల్దార్‌లకు 22 దరఖాస్తులు, ఇతర శాఖలకు 15 దరఖాస్తులు, డీఆర్‌డీఓకు 5 దరఖాస్తులు ప్రజల నుండి స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాజేంద్రకుమార్, ఆర్డీఓ కిషోర్‌కుమార్, జెడ్‌పీసీఈఓ సురేష్‌కుమార్, డీఆర్‌డీఓ పిడి కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.